www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 47 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Sunday, June, 7, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00



ఎట్టకేలకు చిక్కిన

## నేపాలీ గ్యాంగ్..

### వెలుగులోకి షాకింగ్ నిజాలు..

**హైదరాబాద్,జూన్, 06:**
మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేపాలీ గ్యాంగ్ హల్చల్ చేసిన విషయం తెలిసిందే. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూరులో రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ ఇంట్లో ఈ గ్యాంగ్ దోపిడీకి పాల్పడింది. తాజాగా ఈ దోపిడి కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో పరారీలో నేపాలీ గ్యాంగ్‌ను ఎట్టకేలకు పట్టుకున్నారు. గత నెల 12వ తేదీన రిటైర్డ్ ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ ఇంట్లో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన మమత, రాజేశ్ అనే పనివాళ్లు తమ సహచరులతో కలిసి దోపిడీకి పాల్పడ్డారని దర్యాప్తులో తేలింది. ఇంట్లో పనికి చేరిన కేవలం 13 రోజులకే వారు ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పక్కా ప్రణాళికతో దోపిడీకి దిగిన నిందితులు మురళీధర్ మోహన్‌కు మత్తుమందు ఇచ్చి, ఆయన భార్య విజయలక్ష్మిని బెదిరించి నగదు, విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యారు. అనంతరం నేపాల్‌కు పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో పోలీసులు వారి జాడను గుర్తించారు. ఈ దోపిడీకి రాజేశ్, మమతలతో పాటు సబీనా, చాంగ్, సామ్రాట్, బిశ్వాల్, కమల్, శంకర్ తదితరులు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు.

పరిపాలనలో కామన్‌సెన్స్

# ముఖ్యం

### అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

- ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్6:**
రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాల య్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈమార్కెట్‌ను నిర్మిస్తు న్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణ మైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లుఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే..మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా..ఆర్‌ఆర్‌ఆర్ ఆగదు.అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు..పండగ అని నిరూ పిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అనిగుర్తు చేశారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతు న్నారని ధ్వజమెత్తారు. కాళ్లలోక్టటెలు పెట్టినా.. మూసీలో పడిదొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు.
అసూయ పడేవాళ్లు,అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవాచేశారు.రూ.2,284కోట్లతో 239 ఎకరాల్లోఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు.చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్ష లమెట్రిక్ టన్నుల పంటపండలేదా?అని ప్రశ్నించారు.రాష్ట్రంలోఎ క్కడనీళ్లున్నాకాళేశ్వరంనీళ్లు అనే వారనిఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్షకోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేంవికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్,బీజేపీ నేతలుఅసూయ,పగతమపై చూపండని..కానీప్రజల పైకాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని..నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా,ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు.చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని..తాముఅల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీనిచూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రంసంగతి చూస్తామనిహెచ్చరించారు. మాకు మాటలేకాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రంనుంచి నిధులుఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

పశ్చిమాసియా

## ఉద్రిక్తతలు..

### -మోదీ కీలక భేటీ



**ఢిల్లీ,జూన్6:**
పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సలహా మండలితో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం నిర్వహించారు. భారత్‌పై యుద్ధ ప్రభావం తగ్గించే చర్యలపై కసరత్తు, ప్రపంచ వ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధి ని మరింత పెంపొం దించడానికి వివిధ ఆలోచనలు, చర్యలపై చర్చలు జరిపారు. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయంగా వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం పెంపుదల, వాణిజ్యానికి మరింత అనుకూలవాతావ రణాన్ని కల్పించేలా సంస్క రణలను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకుల సమయంలో భారత్ ఆర్థిక వృద్ధిని మరింతగా ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై వివిధ వ్యూహాలను, చర్యలను చర్చించారని వారు పేర్కొన్నారు.



పంజాబ్‌లో ఘోర రోడ్డుప్రమాదం..

## 8మంది మృతి..!

**చండీగఢ్,జూన్,06:**
పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్–ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితు లంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేం దుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోమీ దేరాకు శనివారం ఉదయం ప్రయాణం మట్నదలుపెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్ వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది.

చేప ప్రసాదం ఏర్పాట్లు

# ముమ్మరం..



- నేడు సత్యనారాయణ స్వామి పూజలు
8న ప్రసాదం తయారీ
- రాత్రి నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణీ

**హైదరాబాద్,జూన్,06:**
మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని పంపిణీ చేయడానికి బత్తినికుటుంబ సభ్యులు అంతా సిద్ధం చేశారు. ఈనెల 8న రాత్రి 9 గంటల నుంచి మరుసటి రోజు రాత్రి వరకు కొనసాగుతుందని బత్తిని గౌరి శంకర్ గౌడ్ తెలిపారు. చేప ప్రసాదం తయారీలో భాగంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు దూద్‌బౌ లిలోని స్వగృహంలో సత్యనారా యణ స్వామివ్రతం, బావి పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 8న ఉదయం చేప ప్రసాదాన్ని తయారు చేసిన అనం తరం దూద్ బౌలిలోని స్వగృహంలో కుటుంబ సభ్యులంతా చేప ప్రసాదాన్ని తీసుకున్న అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పంపిణీ ప్రారంభమవుతుంది.

తమిళనాట బీజేపీకి

# వరుస షాక్‌లు..!

## సుమతి వెంకటేశ్ రాజీనామా



**చెన్నై, జూన్ 6:**
తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కే అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లో నే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శిసుమతి వెంకటేశ్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘమైన భావోద్వేగ లేఖను పంచుకున్నారు. భారమైన హృదయంతో తప్పుకుంటున్నానని.. చాలా రోజులు ఆలోచించిన తర్వాతే తానీ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సుమతి వెంకటేశ్ తెలిపారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ, పార్టీతో తన అనుబంధాన్ని ముగిస్తున్నానని ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. బీజేపీలో పనిచేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని కూడా సుమతి అన్నారు.అయితే, పార్టీ వీడినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, జాతీయవాదం, దేశభక్తి సిద్ధాంతాలు తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని సుమతి వెంకటేశ్ స్పష్టం చేశారు. తనపదవీ కాలంలో సహకరించిన జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు, తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లినకే అన్నా మలై ఇటీవల పార్టీకి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వంశ పారంపర్య రాజకీయాలు, వ్యక్తిగత ఆరాధన లకు దూరంగా, సాధారణ ప్రజల రాజకీయం తీసుకురావడమే లక్ష్యంగా తాను సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

మళ్లీ దాడులకు దిగిన ఇరాన్..

# గల్ఫ్‌లో కలకలం

**ఢిల్లీ,జూన్6:**
గల్ఫ్‌లో మళ్లీ కలకలం రేగుతోంది. కువైట్, బహ్రెయిన్‌లను టార్గెట్ చేస్తూ ఇరాన్ శనివారం మిసైల్స్‌ను ప్రయోగించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా తమను రెచ్చగొట్టడంతోనే ఈ దాడులు చేయాల్సి వచ్చిందని ఇరాన్ ఆరోపించింది. కువైట్, బహ్రెయిన్ గగనతలంలో మిసైల్స్ దూసుకుపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ దాడుల నేపథ్యంలో కువైట్, బహ్రెయిన్ ప్రభుత్వాలు సైరెన్‌లు మోగించి ప్రజలను అప్రమత్తం చేశాయి.తాజా దాడులపై స్పందించిన ఇరాన్ సైన్యం ప్రతినిధి.. పరిస్థితి మళ్లీ దిగజారడానికి అమెరికానే కారణమని ఆరోపించారు. కువైట్, బహ్రెయిన్ వైపు వెళుతున్న విమానాలను దారి మళ్లించాలని సూచించారు. అక్కడి ప్రజలు ఎయిర్‌పోర్టులకు దూరంగా ఉండాలని చెప్పారు. మరోవైపు, ఇరాన్ దాడుల నేపథ్యంలో శనివారం కువైట్ ఎయిర్‌పోర్టులో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరికొన్నింటిని దారి మళ్లించినట్టు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ పేర్కొంది. యూఎస్ సైనిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలను ఇరాన్ తరచూ టార్గెట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇరాన్ మొత్తం ఏడు మిసైల్స్‌ను కువైట్, బహ్రెయిన్ వైపు ప్రయోగించిందని అమెరికా సైనిక అధికారులు తెలిపారు. తాము ఆరు మిసైల్స్‌ను అడ్డుకున్నామని, ఒక ఇరాన్ మిసైల్ అసలు లక్ష్యాన్నే చేరుకోలేదని చెప్పారు. ఇక తమ సిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని కూడా అన్నారు. యూఎస్ 5వ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం ఇరాన్ దాడుల్లో దెబ్బతిందన్న వార్తలను కూడా తోసిపుచ్చారు. ఇక ఇరాన్ రాడార్ వ్యవస్థలను అమెరికా శుక్రవారం ధ్వంసం చేసింది. వాటితో ప్రాంతీయ భద్రతకు ముప్పు ఉందని పేర్కొంది. ఇరాన్ డ్రోన్‌లను అడ్డుకున్నామని కూడా అమెరికా పేర్కొంది. హిందూ మహాసముద్రంలో ఒక ఇరాన్ నౌకను కూడా అడ్డుకున్నట్టు చెప్పింది.

సుప్రీంకోర్టుకు వెళ్లి ప్రభుత్వ భూములను

# కాపాడుతాం: కవిత



**హైదరాబాద్, జూన్ 6:**
రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్‌పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా.. పేదల కాలనీల్లో దాడులు చేసిఆభూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్‌బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీవెనుక ఓఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయిం ట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆతర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు.తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

Sunday, June, 7, 2026

# విద్యుత్ నియంత్రికకు "రక్షణ కంచె" ఏర్పాటు చేయండి సారూ..!

### రాజోలి గ్రామ ప్రజలు



అలంపూర్ నియోజకవర్గం, జూన్ 6, ప్రజా దర్బార్ : జోగులాంబ గద్వాల జిల్లా మండల కేంద్రమైన రాజోలి లో గాంధీ చౌక్ లోని విద్యుత్ నియంత్రికకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిత్యం వందలాది మంది పబ్లిక్ తిరిగే కూడలి కాబట్టి ఓవైపు శాంతినగర్కు మరోవైపు సుంకేసుల డ్యామ్ వైపు అదేవిధంగా రాజోలి బస్టాండ్ వైపు ఎక్కువ శాతం వస్తు పోతుంటారు. ఈ విద్యుత్ నియంత్రిక రహదారి పక్కనే ఉన్నందున చాలా ప్రమాదకరంగా ఉందని ఈ నియంత్రకకు రక్షణ కంచి ఏర్పాటు చేయాలని పలు పత్రికలలో వార్తా ప్రచురణ చేసినప్పటికీ సంబంధిత విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రజల నుండి విమర్శలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగితే తప్ప రక్షణ కంచి ఏర్పాటు చేయరా అంటూ ప్రజలు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో జరగరాని సంఘటన ఏదైనా జరిగితే సంబంధిత విద్యుత్ శాఖ వారే పూర్తి బాధ్యతతో.. భారీ మూల్యం చెల్లించక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ విద్యుత్ నియంత్రికా పక్కన నుంచే మండల అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వందలాది రైతులు, రైతు కూలీలు పోతూ– వస్తూ ఉంటారు .ముఖ్యంగా ఈ నియంత్రికకు 25 మీటర్ల దూరంలో ప్రభుత్వ అనుమతులు ఉన్న వైన్ షాప్ ఉంది . మద్యం ప్రియులు, మద్యం సేవించి నియంత్రిక దగ్గర ఏమాత్రం తులుతూగిన అంతే సంగతులు.. నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి .ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని విషయం తెలిసి కూడా.. విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ విషయమై రాజోలి విద్యుత్ ఏఈ నీ చరవాణి ద్వారా వివరణ కోరగా.. ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు రాజోలి లైన్మెన్ శ్రీరాములు కు ఫోన్ చేయగా ఆయన మాట్లాడుతూ గాంధీ చౌక్ లో విద్యుత్ నియంత్రికకు రక్షణ కంచలేదు ఇది వాస్తవం. విద్యుత్ నియంత్రికకు రక్షణ కంచ లేకపోవడంతో.. ఇది చాలా ప్రమాదకరంగా ఉందనే విషయం కూడా నిజమే. ఈ విషయం ఉన్నతాధికారులకు ప్రపోజల్ పెట్టాము కానీ ఇంతవరకు మాకు పై అధికారుల నుండి సమాచారం లేదు అని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి , రాజోలి గాంధీ చౌక్ లోని విద్యుత్ నియంత్రికకు రక్షణ కంచె ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

### ఫోక్ యాక్టర్ నజీమ్ పిలుపు




షాబాద్ ,జూన్ 05(ప్రజాదర్బార్ ): పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఫోక్ యాక్టర్ నజీమ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్వంభర ఫౌండేషన్, నేచర్ గ్రీన్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, కళాశాల యాజమాన్యం సహకారంతో గురువారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నజీమ్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం కీలకమని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో అటవీ విస్తీర్ణం తగ్గకుండా కృషి చేయాలని సూచించారు. మొక్కల నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించి, వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. "ఒక వ్యక్తి-- ఒక చెట్టు--ఒక తరం" నినాదంతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్వోడీలు గోపాల్, మధుసూదన్, ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లూయెన్సర్ పవన్, విశ్వంభర ఫౌండేషన్ ప్రతినిధులు వంగల సంతోష్, పోచంపల్లి రాజేష్, రామ్ చందర్ రెడ్డి, నాగ చందర్ రెడ్డి, రాజశేఖర్, అమర్నాథ్ లింగంపల్లి, శ్రీ వర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా దర్బార్) నాగర్కర్నూల్ జిల్లాఅచ్చంపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ హేమంత్, కేశవ పాటిల్ విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని శానిటేషన్ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. రహదారుల పరిశుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరును పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. పట్టణం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజ్ పనులను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారాలబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి వెళ్లేలా పనులను వేగవంతంగా పనులను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అన్నారు. తదనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నిల్వ ఉన్న మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత, మందుల వ్యాలిడిటీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, పాముకాటు, కుక్కకాటుల మందులతో పాటు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రులకు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# తల్లి పేరుతో ఓ మొక్క నాటండి.. హరిత భారతానికి తోడ్పడండి :డా.మల్గారి వైభవ్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 5 (ప్రజాదర్బార్): తల్లి పేరుతో ఓ మొక్కను నాటి హరిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 సంవత్సరాల అభివృద్ధి పాలన పూర్తయిన సందర్భంగా చేవెళ్లలోని గుండం వద్ద మొక్కలు నాటడంతో పాటు శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా డా. వైభవ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరితమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, శర్వలింగం, అడెట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్, జైశంకర్, రామన్నగూడ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, చేవెళ్ల కౌన్సిలర్ మనీషా అనంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పాగా వెంకటేష్, గణేష్, జయసింహ రెడ్డి, గోవర్ధన్, రవి పామెన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తంగళ్లపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ పూర్తి




తంగళ్ళపల్లి, జూన్ 06(ప్రజా దర్బార్): రైతులకు అండగా నిలిచిన స్థానిక నాయకులు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. సుమారు 15 వేల క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, కేటాయించిన లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించారు. రవాణా ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక సర్పంచ్ మోర లక్ష్మీరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నరసింహం గౌడ్ చొరవ తీసుకుని ట్రాక్టర్ యజమానులతో సమన్వయం చేశారు. దీంతో ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు చేర్చడం సాధ్యమైంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు అందించిన సహకారానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోని, సర్పంచ్ మోర లక్ష్మీరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నరసింహం గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గంగ హనుమాన్లు, ఆసాని జనార్దన్ రెడ్డి, విజయ్, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది నరేష్, సెంటర్ ఇన్చార్జ్ రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 8న శ్వాసకోశ వ్యాధులకు మృగశిర ఆయుర్వేద ఔషదం ఉచితంగా పంపిణి




జగిత్యాల, జూన్06,(ప్రజాదర్బార్)శ్వాసకోశ వ్యాదులైన, జలుబు, దగ్గు, ఆస్తమా, ఇసినో ఫైలియా, మొదలైన అలర్జీ సంబంధించిన నయం చేస్తూన్న రోగ నిరోధంకంగా ఉపయోపడే ఔషధాన్ని జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము చింతకుంట చెరువు దగ్గర సూర్య ధన్వంతరినగర్ లో మృగశిర కార్తె సందర్భంగా మిరుగు మందు, మృగశిర ఆయుర్వేద ఔషదంను తేదీ: 2026 జూన్ 08 సోమవారం రోజున ఉదయం 9 గంటల నుండి ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు ఈ ఔషధాన్ని అవసరం అయిన వారు వచ్చి వినియోగించుకోగలరు అని కోరారు .ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ఈ మందుని గత 15 సంవత్సరాల నుండి ఉచితంగా అందజేయడం జరుగు చున్నది. ఔషదం సేవించిన వారికి శ్వాసకోశ వ్యాదులైన, జలుబు, దగ్గు, ఆస్తమా, ఇసినో ఫైలియా, మొదలైన అలర్జీ సంబంధించిన నయం చేస్తూ రోగ నిరోధంకంగా ఉపయోపడుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుంది. కాబట్టి యిట్టి అవకాశాన్ని జగిత్యాల మరియు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు ఉపయోగించుకో వాలిని నిర్వాహకులు ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడింట్ వొడ్నాల శ్రీనివాస్,రాజాసాగర్ తెలియజేసారు.

# రైతులను విస్మరిస్తున్న మోడీ పెంచిన ఎరువులు ధరల తగ్గించాలి



. కారేపల్లి, ప్రజాదర్బర్ జూన్ 6 పెంచిన ఎరువులు ధరల తగ్గించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్. అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఖఱబసెం) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, శనివారం సింగరేణి మండల డిప్యూటీ తహసిల్దార్ కి (సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తేజ నాయక్. మాట్లాడుతూ, 2026 వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావంతో ఏ ఏ ప్రాంతాలలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయో వాతావరణ శాఖ ప్రకటించింది. వ్యవసాయానికి మూలం విత్తనం. లేనిదే వ్యవసాయం లేదు. వ్యవసాయ ఆధారిత ఆయా ప్రాంతాలకు రైతాంగానికి సరిపడినన్ని పూర్తి సబ్సిడీపై ఏ ఏ విత్తనాలు అవసరాన్ని బట్టి ఇవ్వాలి. రాష్ట్రంలో7.46 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు కేవలం 1.62 లక్షల క్వింటాళ్లు సబ్సిడీపై సరఫరా చేస్తుంది. హైబ్రిడ్ జొన్న, మొక్కజొన్న 75 % చిరుధాన్యాలు 50% పప్పు ధాన్యాలు 30% సెనగ 25 % వేరుశెనగ, నువ్వులు 40 % మినుము, కందులు, సబ్సిడీపై అందించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో 90 % సబ్సిడీపై ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ కారేపల్లి కామేపల్లి మండలాల్లో రైతులందరికీ సబ్సిడీపై ఇవ్వడానికి అనేక అన్ని రకాల విత్తనాలు ఇవ్వాలని ఏ యు కె ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో(ఖఱబసెం) ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు పుల్లకాని సత్తిరెడ్డి, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు. వడ్డే వెంకటేశ్వర్లు,అఖిలభారత ఐక్య రైతు మండల కమిటీ సభ్యులు బాణోత్ బాలు నాయక్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు రావుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ లీకేజీతో దుర్వాసన ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

### చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి



చేవెళ్ల, జూన్ 6(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సీపీఐ కాలనీలో డ్రైనేజీ పైప్లైన్ దెబ్బతినడంతో మురుగునీరు బయటకు లీకై తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. బీసీ హాస్టల్ రోడ్డులో ఇళ్ల మధ్యగా వెళ్లే డ్రైనేజీ పైప్లైన్ పాడవడంతో మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోందని స్థానికులు తెలిపారు. లీకేజీ కారణంగా పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని, ఆ వాసన ఇళ్లలోకి రావడంతో రోజువారీ జీవనం ఇబ్బందికరంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన కారణంగా ఆహారం కూడా సరిగా తీసుకోలేకపోతున్నామని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు పురపాలక శాఖ అధికారులకు, సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపించారు. మురుగునీరు నిల్వ ఉండటంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి దెబ్బతిన్న డ్రైనేజీ పైప్లైన్ను మరమ్మతు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## చేవెళ్ల సహకార సంఘంలో సామాజిక న్యాయం అమలు చేయాలి: ఎంఆర్పీఎస్



చేవెళ్ల, జూన్ 5 (ప్రజాదర్బార్): చేవెళ్ల కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంఆర్పీఎస్ చేవెళ్ల మున్సిపల్ 9వ వార్డు అధ్యక్షుడు టి. చందు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.సొసైటీ చైర్మన్ పదవి జనరల్ వర్గానికి కేటాయించబడుతున్న నేపథ్యంలో, గతంలో వైస్ చైర్మన్ పదవి బీసీ వర్గానికి దక్కినందున ఈసారి ఆ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సహకార సంఘాల పాలకవర్గాల్లో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమని పేర్కొన్నారు.ఎస్సీ వర్గానికి వైస్ చైర్మన్ పదవి కేటాయించడం ద్వారా సామాజిక సమానత్వం బలోపేతం అవుతుందని, వెనుకబడిన వర్గాల రాజకీయ భాగస్వామ్యానికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారులు, ఎన్నికల నిర్వహణ కమిటీ, పాలకవర్గ సభ్యులు పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకు సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన



చేవెళ్ల, జూన్ 6( ప్రజాదర్బార్ ) : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా శాఖలో శనివారం అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. అలాగే అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించి, మంటలు చెలరేగిన సమయంలో ఎలా స్పందించాలో బ్యాంకు సిబ్బందికి తెలియజేశారు.కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖకు చెందిన ఎస్ఎఫ్‌వో రవీందర్ రెడ్డి, ఫైర్ ఫైటర్లు యు. గోపాల్, బి. శివుడు పాల్గొని సిబ్బందికి సూచనలు చేశారు. అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి భద్రతా నిబంధనలు పాటించాలని వారు సూచించారు.

## ఎల్‌నీనో ప్రభావంపై రైతులకు అవగాహన

కాల్వశ్రీరాంపూర్,జూన్ 06(ప్రజాదర్బార్): ఎల్‌నీనో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సంధ్య సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న గ్రామసభల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గంగారం,కునారం,జాఫర్‌ఖాన్‌పేట గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పప్పు దినుసులు,అపరాలు,నూనెజాతి పంటలను సాగు చేయడంతో పాటు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని రైతులకు సూచించారు.అలాగే 'కేతి బచావో అభియాన్' సేవ్ ఫార్మ్, కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని,రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ రేకుల జ్యోతి-రఘు, మంథన రాజయ్య,యాదగిరి జ్యోత్స్న- శ్రీనివాస్,ఉప సర్పంచులు,మండల వ్యవసాయ అధికారి సంధ్య తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈవోలు,వివిధ శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు ప్రభుత్వమే అందించాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




మిర్యాలగూడ,జూన్6(ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి పిల్లలు చదువులకు ప్రభుత్వం కుట్రలు చేయడం పట్ల ఎంతోమంది పేద బీసీ విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు పేద బడుగు బలహీన వర్గాల పిల్లలందరూ విద్యతోనే చైతన్య వంతులు అవుతారని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని అవకాశం ఉంటుంది కాబట్టి ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు బీసీ విద్యార్థులు ఏ కోర్సు చదువుకున్న పూర్తి ఫీజు బాధ్యత ప్రభుత్వమే తీసుకునేది నేడు దానికి భిన్నంగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను వంచించడం బాధాకరం గతం లో ఇంజనీరింగ్, మెడిసిన్ , ఎంబీఏ, ఎంసీఏ, పీజీ ఇతర వృత్తి కోర్సులు చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించడం తో అనేకమంది పేదలు ఉన్నత విద్యని అభ్యసించి నేడు మంచి స్థాయిలో ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి నేడు తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాల పిల్లల చదువులు ఏ విధంగా మారాయి అంటే ఇంజనీరింగ్ చదవాలి అంటే కాలేజీ యాజమాన్యాలు డొనేషన్ ల పేరుతోటే 10 నుండి 12 లక్షల రూపాయల వరకు వసూళ్లు చేయడమే కాకుండా సంవత్సరానికి మూడు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రభుత్వం వాళ్లపై నేటికీ ఏలాంటి చర్యలు తీసుకోలేదు ఇంత పెద్ద మొత్తాన డబ్బులు చెల్లించి చదువుకునే పరిస్థితి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక కూలి పనులు చేసుకునే పిల్లలు ఎంతోమంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారని ఆయన అన్నారు విద్యా అనేది ప్రతి పేదవాడి హక్కుగా గతంలో ఉండేది నేడు మాత్రం విద్య కేవలం ఒక పెద్దవాడి చదువుగా మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద వర్గాల అభ్యున్నతికి విద్య ఎంతో తోడ్పడుతుంది ఆ విద్య నేడు వ్యాపారంగా మారి లక్షల రూపాయల వరకు పలుకు తుండడంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు చదువు కోలేకపోతున్నారు విద్యను వ్యాపారం చేస్తున్న వారిపై ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పేద వర్గాలు చదువుకునే చదువులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తే ఎంతోమంది పిల్లలకు ప్రయోజకులు అవుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో .. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క నాగేశ్వరరావు , బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి రవీందర్ గౌడ్, మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డు సమస్యలపై మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం



హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి , జూన్ 6 ( ప్రజా దర్బార్): స్థానిక జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నిర్వహించిన పట్టణ ప్రగతి--ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్‌కు కాలనీవాసి, న్యాయవాది, ఏఐఎఫ్‌బీ పార్టీ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.వినతిపత్రంలో ప్రధానంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని వరద కాలువల ప్రధాన కూడళ్ల వద్ద జాలి గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు కాలువల్లో చేరి నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా నివారించవచ్చని తెలిపారు. అలాగే కాలనీలో నూతనంగా నిర్మించిన యోగా పార్కును వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, దానికి ఆనుకుని ఉన్న చేతిపంపును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఆరో వార్డులో ఉన్న ఓపెన్ జిమ్‌ను 2020లో నిర్మించిన పార్కులోకి మార్చి ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓపెన్ జిమ్ సమీపంలో చెత్తతో నిండిన ఖాళీ స్థలాన్ని వెంటనే శుభ్రపరిచి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని విన్నవించారు.వినతిపత్రాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ సమస్యలపై సానుకూలంగా స్పందించి, కౌన్సిల్ సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతా నరేష్, ఏఐఎఫ్‌బీ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీయా ఉల్ అలీ, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్, బీజేపీ నాయకుడు మహమ్మద్ నసీరుద్దీన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత.

### మండల పరిషత్ అధికారిని మహ్మాద్ పర్వీన్ కైసర్.



పజా దర్బార్ చింతకాని జూన్ 06....(ప్రతినిధి) మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని చింతకాని మండల పరిషత్ అధికారిని మహ్మాద్ పర్వీన్ కైసర్ పేర్కొన్నారు.. శనివారం నాడు నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ నారగాని రాంబాయి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభకు హాజరై ఆమె ప్రసంగించారు.. ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణ నియమాలు యధావిధిగా,తప్పకుండా పాటించాలని,వర్షా కాలం నేపద్యంలో గ్రామంలో డెంగ్యూ,మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు... మరియు ఈ గ్రామ సభకు హాజరైన వివిధ శాఖల అధికారులు తమ యొక్క డిపార్ట్మెంట్ వారీగా నివేదికలను గ్రామ సభలో ప్రజల ముందు ఉంచడం...అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ గ్రామ సభలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,గ్రామ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్,ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ బి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ జెఈ మహేష్,కరెంట్ ఏ ఇ సాయిశ్రీధర్,లైన్ ఇన్స్పెక్టర్ సూర్యమోహన్,పోలీసు కానిస్టేబుల్ దుర్గారావు,ఐకెపి సీసీ భాస్కర్,గ్రామ పాలనా అధికారులు జాని జాన్పాషా, ఉద్దండు,విష్ణు నారాయణ, ఏ యన్ యం సుజాత, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, ఆలస్యం రవి,సామినేని అప్పారావు,కంభం వీరభద్రం, వార్డు సభ్యులుఅన్నేపోగు రవి,గురీజాల జయకుమార్, గంధం ఇందిర,మాఘం వెంకటేశ్వర్లు,చెట్టిపోగు నరేష్, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన



సిరిసిల్ల టౌన్ , జూన్ 6, ( ప్రజాదర్బార్ ) భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ (ౚ×=) ఓటర్ నమోదు ప్రక్రియపై శనివారం స్థానిక 26వ వార్డు సంజీవయ్య నగర్--ఆనంతనగర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి తుల ఉమా, పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, 26వ వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులకు బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు విధానం, ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదులో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారపు రవీందర్, వెలముల శ్రీనివాసరావు, బండి చంద్రయ్య, నెల్లుట్ల వెంకటేష్, రాహుల్, నాంపెల్లి వేణు, మోగిలిపువ్వ వెంకన్న, సిరిగిరి శేఖర్, గాజుల అనిల్, భాస్కర్, నాగరాజు, అంజన్న, బన్నీ, రాకేష్, శ్రీలత, లత, వినోద, లావణ్య, లాస్య, రజిత, జ్యోతి, ఇందిరా, పుష్ప, కావ్య, సంధ్య, పావని, మనసా, శివాని తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.

## తంగళ్లపల్లిలో ఏఈఓలకు ఆత్మీయ సత్కారం



తంగళ్ళపల్లి, జూన్ 06(ప్రజా దర్బార్):తంగళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో తంగళ్లపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) కర్ణాకర్ బదిలీపై వెళుతున్న సందర్భంగా, అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈఓ గంగాను సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రైతులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, కర్ణాకర్ గత ఎనిమిది సంవత్సరాలుగా ఏఈఓగా సమర్థవంతంగా సేవలందిస్తూ ప్రభుత్వం మరియు రైతుల మధ్య వారధిగా నిలిచారని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి వారి మన్ననలు పొందారని కొనియాడారు. అలాగే నూతన ఏఈఓ గంగా కూడా అదే స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎడమల బాల్‌రెడ్డి, దోర్నాల జయరాం రెడ్డి, ఏరా శ్రీనివాస్ రెడ్డి, ఏగుర్ల కర్ణాకర్, దుందడి రమేష్, మిడిదొడ్డి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 6, ప్రజాదర్బార్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ సుజాత శ్రావన్  దేశాయ్ అన్నారు. శనివారం పిట్లం మండలం కంబాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా  గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గ్రామ ప్రజలు,అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అధికారులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను గ్రామ సర్పంచ్ కోరారు.తర్వాత గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.  వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటానన్నారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అంజవ్వ, గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ప్రవీన్, పంచాయతీ కార్యదర్శి అంబయ్య,జిపిఓ రవి, విద్యుత్ శాఖ లైన్ మెన్ రవి, ఆరోగ్య కార్యకర్త అనిత, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



నిజాంసాగర్ (జుక్కల్) జూన్ 6, ప్రజా దర్బార్: గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ గంగి రమేష్ యాదవ్ అన్నారు. శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సహకా రంతో  గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా మురికి కాల్వల ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తానని అన్నారు. ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లత,ఉప సర్పంచ్ సాయా గౌడ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య,వార్డు సభ్యులు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ష్టాపురంలో గ్రామ సభలో అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష,

అయిజ జూన్ 06,( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో కిష్టాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సభ సర్పంచ్ జయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంచాయతీ అధికారి తులసి పాల్గొని, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించారు. వివిధ శాఖల మండల అధికారులు, గ్రామాధికారులు హాజరైన ఈ సభలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామాభివృద్ధిలో అధికారులు, గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు.

# పిల్లల భద్రత, విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి - ఉమెన్ సేఫ్టీ వింగ్ రాష్ట్ర డీజీపీ అభిలాష బిస్తూ




**నల్లగొండ/కనగల్ జూన్ 06 (ప్రజాదర్బార్)** పిల్లలు సురక్షితంగా ఉంటేనే సమాజం సురక్షితంగా ఉంటుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లల భద్రత, విద్య, విలువల పెంపకానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ రాష్ట్ర డీజీపీ ఐపీఎస్ అభిలాష బిస్తూ అన్నారు. శనివారం ఆమె కనగల్లు మండలం, చెర్లగౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల పంచాయతీ కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నప్పటి నుండే పిల్లలకు విద్యతో పాటు, కష్టపడే తత్వం, నైతిక విలువలు నేర్పించాలని సూచించారు. భవిష్యత్తులో పిల్లలు కుకింగ్, కబడ్డీ, వాలీబాల్, క్రీడలు, కళలు తదితర అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధికి తోడ్పడతారని అన్నారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. బాల పంచాయతీలో విద్యార్థులు తమ గ్రామంలో ఉన్న సమస్యలను భయపడకుండా ధైర్యంగా ప్రస్తావించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. సమాజంలో మార్పు రావాలంటే పిల్లలు బాగా చదవాలని, తల్లిదండ్రులు వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా పాఠశాల భవనానికి పెయింటింగ్ మరియు ఇతర అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ పోలీసు శాఖ చేపట్టిన బాల పంచాయతీ కార్యక్రమం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీసే మంచి వేదికగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు ఎంతో ధైర్యంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం అభినందనీయమని చెప్పారు. చదువుతో పాటు , కుకింగ్, వాలీబాల్, క్రికెట్ తదితర రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రస్తుతం 12 సంవత్సరాల వయస్సులో ఉన్న ఈ చిన్నారులే 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలను చూసే భావితరమని, దేశ నిర్మాణంలో కీలక




పాత్ర పోషిస్తారని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ, బాల పంచాయతీ ద్వారా విద్యార్థులు గ్రామ సమస్యలను, తమ అవసరాలను నిర్భయంగా వెల్లడించారని చెప్పారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి బాల పంచాయతీ నిర్వహించి, విద్యార్థులు తెలిపిన సమస్యల పరిష్కారంపై సమీక్ష చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, డి.ఎస్.పి శివరాం రెడ్డి, సి డబ్ల్యూ ఓ చైర్మన్ చింత కృష్ణయ్య, ఎంపీడీవో వేద, సర్పంచ్ చిలకరాజు సునీత వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కల్మారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ

**-చేగూరి మల్లేశం జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం**



**వలిగొండ,ప్రజాదర్బార్ జూన్ 6:**వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేగూరి మల్లేశం జన్మదినం సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వికలాంగులకు ఆహార పదార్థాలు అందజేశారు. కార్యక్రమంలో నారగోని పాండు,చేగూరి యాదయ్య,చేగూరి పరమేష్,చేగూరి సురేష్,నారగోని మురళి,అనిల్,ఉదయ్,ప్రసాద్,సాయి చరణ్,గౌతమ్,బన్నీ,భాను తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తాము

**- జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూన్ 06 (ప్రజాదర్బార్)** :ఈనెల 21న జరగనున్న నీట్ 2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. శనివారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు మరియు అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. రద్దయిన నీట్ 2026 పరీక్షను దేశవ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వరిధాన్యం కనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా 96% పూర్తయిందని మిగతా ధాన్యాన్ని రెండు, మూడు రోజుల్లో గా పూర్తి స్థాయిలో కొనాలని అన్నారు. 9వ తేదీన హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల బస్సులను ప్రారంభిస్తారని జిల్లాల నుండి బస్సులను ఎస్ హెచ్ జి మహిళలతో కలిసి పంపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లను అందించేందుకు త్వరలో జిల్లాలకు క్లాత్ లు పంపిస్తామని వాటిని కొట్టేందుకు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ 2026 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్




శాఖ మరియు ఇతర శాఖల సహకారంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లాలో వరిధాన్యం కొనుగోలును ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో 23 మండల మండల సమైక్యలకు బస్సులను ఇవ్వడం జరిగిందని, ఆయా బస్సులను 9న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఎస్ హెచ్ జి మహిళతో కలిసి బస్సులను హైదరాబాద్ కు పంపుతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించేందుకు ప్రభుత్వం నుండి క్లాత్ వచ్చిన వెంటనే స్టిచ్చింగ్ చేసేందుకు మండలాల వారిగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డీఎం సివిల్ సప్లై గోపికృష్ణ, డిసిఓ వరలక్ష్మి, డివిఓ స్వరూపారాణి, డిపిఓ రవీందర్, జిల్లా రవాణా శాఖ అధికారి జోగేశ్వర్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి 'రజియా'ను ఆదుకోండి.. ఎమ్మెల్యే బాలు నాయక్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల వేడుకోలు

**- తీవ్ర కిడ్నీ సమస్యతో చిన్నారి పోరాటం**

**- సోమవారమే అత్యవసర ఆపరేషన్**

**- రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి.. పెద్ద మనసుతో కాపాడాలని మునుగోడు ఎమ్మెల్యేకు కన్నీటి అభ్యర్థన**



**చింతపల్లి, జూన్ 06 (ప్రజా దర్బార్)**నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని మాల్ వెంకటేశ్వర నగర్‌కు చెందిన అవినుద్దీన్--నిరంజన్ దంపతుల కుమార్తె రజియా మొహమ్మద్ తీవ్ర కిడ్నీ సమస్యతో బాధపడుతోంది. ప్రస్తుతం ఆ చిన్నారి హైదరాబాద్ మలక్ పేటలోని కిడ్నీ సెంటర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పరీక్షించిన వైద్యులు సోమవారం అత్యవసరంగా శస్త్రచికిత్స (ఆపరేషన్) నిర్వహించాల్సి ఉందని స్పష్టం చేశారు. అయితే, ఆపరేషన్‌కు అయ్యే భారీ ఖర్చులను భరించే స్థోమత లేక ఆ నిరుపేద కుటుంబం తీవ్ర ఆందోళనలో మునిగిపోయింది. ఆపదలో ఉన్నవారికి అండగా



నిలిచే ఎమ్మెల్యే గారే మాకు దిక్కు రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవించే ఈ కుటుంబానికి అంత పెద్ద మొత్తంలో డబ్బు సమకూర్చుకోవడం అసాధ్యంగా మారింది. మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతోమంది పేదలకు, ఆపదలో ఉన్న రోగులకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రాణాలు నిలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పైనే ఈ కుటుంబం పూర్తి ఆశలు పెట్టుకుంది. "మా నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంతో ఉదార హృదయులు, పేదల పాలిట దేవుడు.. మా చిన్నారి పరిస్థితిని చూసి ఆయన పెద్ద మనసుతో స్పందించి ఆదుకోవాలి" అని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలి సమయం చాలా తక్కువగా ఉండటంతో, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి చికిత్సకు తమ వంతు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. మీరిచ్చే చిన్న సహాయం రజియాకు పునర్జన్మను ఇస్తుంది.

# పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం: సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్

**- వ్యాధుల నివారణకు పరిశుభ్రతే మార్గం**

**- వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధతపై ప్రత్యేక గ్రామసభ**

**- వర్షాకాలం నేపథ్యంలో గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కోరిన సర్పంచ్**

**దౌల్తాబాద్ జూన్ 6 (ప్రజా దర్బార్)** మండల కేంద్రం దౌల్తాబాద్ గ్రామంలో శనివారం ప్రత్యేక గ్రామసభ ఎంపీడీవో అఫ్జలొద్దిన్, సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇళ్ల పరిసరాలు, వీధులు, కాలువలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామ ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి



చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ప్రతిభ, గిరిజ, సరోజ, రాధిక, ఆశా వర్కర్ బాలమణి, వార్డు సభ్యులు ఆల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం, జీర్కపల్లి నాగమణి నర్సింహులు, విస్లావత్ లక్ష్మీ చందర్, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, సీఏ రజిత, నాయకులు పవన్ కళ్యాణ్, నరేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్,జూన్ 6(ప్రజాదర్బార్, ప్రతినిధి)**ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై సంబంధిత అధికారులు అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఉండరాదని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను




మొత్తం పారదర్శకంగా నిర్వహించి, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మిగిలి ఉన్న వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరం..!

**హుస్నాబాద్ జూన్ 6 ప్రజాదర్బార్**సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో గల హుస్నాబాద్ ఇండోర్ స్టేడియంలో గత నెల రోజులుగా జరుగుతున్న బాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్ జంగపల్లి వెంకటనర్సయ్య మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఉపయోగపడతాయని, వేసవి శిక్షణ శిబిరాల నుండే ఎంతో మంది జాతీయ క్రీడాకారులు తయారు అయ్యారు అని, క్రీడాకారులు అందరూ బాడ్మింటన్ ను ఇలాగే కొనసాగించి హుస్నాబాద్ ప్రాంతానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలి అని కోరారు, అలాగే శిక్షణ శిబిరం ముగింపు టోర్నమెంట్ కి బహుమతులు స్పాన్సర్ చేసిన సీనియర్ క్రీడాకారుడు అఖిల్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. తదుపరి కార్యక్రమంలో శిక్షణ శిబిరం ముగింపు టోర్నమెంట్ గెలుపొందిన క్రీడాకారులు బాలికల సింగిల్ విభాగం లో మొదటి స్థానం నిలిచిన



స్ఫూర్తి, రెండవ స్థానం భవిగ్న, బాలుర సింగిల్ విభాగంలో మొదటి స్థానం నితీష్, రెండవ స్థానం అభిరామ్, బాలుర డబుల్ విభాగం లో మొదటి స్థానం లో నిలిచిన జంట నితీష్,అభిరామ్ రెండవ స్థానంలో నిలిచిన సాయి ప్రణీత్, రుషికేశ్ లకు బహుమతులు ప్రధానము చేశారు. కార్యక్రమం లో కోచ్ దిలీప్ సింగ్, బాడ్మింటన్ సీనియర్ క్రీడాకారుడు గంగిశెట్టి అఖిల్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

# సమాజ భద్రతలో అందరి భాగస్వామ్యం అవసరం ఎమ్మెల్యే టీఆర్ఆర్




**పరిగి జూన్ 06(ప్రజాధర్బార్ )** మహిళలు, విద్యార్థులు, చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి పట్టణంలో నిర్వహించిన "సురక్ష మిత్ర" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా పరిగిలో సురక్ష మిత్ర కార్యక్రమం ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమని కార్యక్రమం అమలుకు కృషి చేసిన జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని అన్నారు. సమాజంలో జరిగే చిన్నచిన్న తప్పులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళల పాత్ర కుటుంబ అభివృద్ధిలో చాలా కీలకమని, ఒక తల్లి చదువుకుంటే కుటుంబమంతా విద్యావంతం అవుతుందని పేర్కొన్నారు. యువత, మహిళలు, ప్రజలందరూ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ మెంబర్ ఆచారి జన్మదిన వేడుకలు...

**మాడ్గుల జూన్ 6(ప్రజాదర్బార్)**జాతీయ బిసి కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి 60వ జన్మదిన వేడుకలను శనివారం మాడ్గుల మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో బిజెపి పార్టీకి చేసిన సేవలను హాలో నాయకులు కొనియాడారు, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన నిత్య కృషివలుడు ఆచారి అని ఆయన జీవితం యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పల్లేటి జగన్, మండల బిజెపి అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, నాయకులు సూదిని శివరాం రెడ్డి, తుమ్మేటి వెంకటరెడ్డి, దండు శ్రీనివాస్ గౌడ్, ఎరుకలి కాటం గౌడ్, ఈర్లపల్లి మధు సీనియర్ నాయకులు



గజ్జ నిరంజన్ గౌడ్, చాట్ల శివ, ఆదిమళ్ళ గిరి, బెల్లంకొండ కృష్ణ ,మండల బూత్ అధ్యక్షులు ఎమ్మె శేఖర్ మహిళా, మోర్చా నాయకురాలు సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### - జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ మండల మహిళా సమాఖ్య ఆర్టిసి బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 06 (ప్రజాదర్బార్):** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు. శనివారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులి వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ తొ కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవా లన్నారు. నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. యోగా డేను నిర్వహించాలని, పిల్లలకు యూనిఫాంలు త్వరగా కుట్టించాలని, సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, ఇంటర్మీడియట్ అధికారి మధార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్న అల్లోల కుటుంబం



**మల్యాల/జూన్, 06(ప్రజా దర్బార్ )**జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో దేవాదాయ, అటవీ, న్యాయ శాఖల మంత్రిగా పని చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము ,ముఖ్య అర్చకులు జితేందర్ ,పవన్ లు వేదోక్త మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందించారు మరియు ఈఓ ఎస్ అంజనారెడ్డి శేషవస్త్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి క్షేత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులు, యువత మరియు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, టెంపుల్ సుపేరెండేంట్ సునీల్ ,చంద్ర శేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

### - కలెక్టర్ దీపక్ తివారీ





**పరిగి జూన్ 6 (ప్రజాధర్బార్ )** వరి కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశించారు. శనివారం పరిగి మండలం రాఘవపూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు ధాన్యాన్ని సకాలంలో తరలించాలని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యం లేకుండా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రవాణా కాంట్రాక్టర్లు అదనపు లారీలను సమకూర్చి ధాన్యాన్ని నిర్దేశిత గడువులోగా మిల్లులకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాఫర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలొగొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామీణ సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని తెలిపారు . వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు గుంతలను పూడ్చివేయాలని, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్‌కృష్ణ, డీపీఓ జయసుధ, తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీవో, జాఫర్‌పల్లి సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత,బాలల రక్షణపై అవగాహణ

### -ప్రజాపాలన కార్యక్రమంలో పోలీసుల ప్రత్యేక చైతన్య సదస్సు




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ జూన్ 6:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళల భద్రత,బాలల రక్షణపై భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హల్ లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అర్జునయ్య ఆధ్వర్యంలో షీ టీమ్,భరోసా సెంటర్,సీడీఈడబ్ల్యూ సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థులకు లింగ సమానత్వం,బాలల భద్రత,సైబర్ నేరాలు,సోషల్ మీడియా వేధింపులు,బాల్య వివాహాలు,మానవ అక్రమ రవాణా,గుడ్ టచ్--బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్లను సంప్రదించాలని సూచించారు. మహిళలు,బాలికలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని,వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన

### -అరోరా కళాశాలలో పోలీసుల చైతన్య కార్యక్రమం






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,జూన్ 6:**ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళికలో భాగంగా భువనగిరిలోని అరోరా కళాశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు .జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ బాబు,తేజం రెడ్డి,కానిస్టేబుల్ శ్రీహరి,మమత,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,సోషల్ మీడియా భద్రత,వ్యక్తిగత సమాచార రక్షణ,మహిళల భద్రత,షీ టీమ్ సేవలు,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహనతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చండూరులో 'పేకాట రాయుళ్ల' గుట్టు రట్టు..

### - బ్యాంకెట్ హాల్‌పై పోలీసుల - మెరుపు దాడి, ఏడుగురు అరెస్ట్!




**చండూరు జూన్ 6 ( ప్రజా దర్బార్ )** చండూరు మున్సిపాలిటీ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి వేళ మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి (ప్రస్తుత చండూరు ఇన్‌చార్జ్) తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం చండూరు ఎస్సై సెలవులో ఉండటంతో, గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి ఇక్కడి అదనపు బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో (శుక్రవారం, జూన్ 5) అర్ధరాత్రి సమయంలో చండూరులోని 'రాజశ్రీ బ్యాంకెట్ హాల్' రూములలో కొంతమంది చేరి పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు ఖచ్చితమైన సమాచారం అందింది. చండూరు సిఐ ఉత్తర్వుల ప్రకారం.. నమ్మదగిన సమాచారంతో గట్టుప్పల ఎస్సై సంజీవరెడ్డి, చండూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (హెడ్ కానిస్టేబుల్) కె. శ్రీరాములు, సిబ్బందితో కలిసి సదరు బ్యాంకెట్ హాల్‌పై హఠాత్తుగా దాడి (రైడ్) చేశారు. బ్యాంకెట్ హాల్‌లోని ఒక రూమ్‌లో తనిఖీ చేయగా, అక్కడ పేకాట ఆడుతూ ఏడుగురు వ్యక్తులు పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి రూ. 8,300/- నగదు, 07 సెల్ ఫోన్లు, ఒక బైకు, మరియు పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై చండూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా పేకాట ఆడటంతో పాటు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. చట్టవ్యతిరేక పనుల గురించి పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

# ప్రజాపాలన గ్రామసభలతో సమస్యల పరిష్కారం

### -ఆలేరు మండలంలోని పలు గ్రామాల్లో అధికారుల అవగాహన కార్యక్రమాలు



**ఆలేరు,ప్రజాదర్బార్ జూన్ 6:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆలేరు మండలంలోని మందనపల్లి ,టంగుటూరు,శారాజీపేట,తూర్పుగూడెం గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ పరిశుభ్రత,ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగు కాలువల పూడికతీత,తాగునీటి సరఫరా,వర్షపు నీటి సంరక్షణ,పంటల వికేంద్రీకరణ,ఉపాధి హామీ పనులు,సీజనల్ వ్యాధుల నివారణ,డ్రగ్స్ నిర్మూలన,రోడ్డు భద్రత,బడిబాట కార్యక్రమం,ఇందిరమ్మ ఇళ్ల పథకం తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

### - వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ కలయిక



**దౌల్తాబాద్ జూన్ 6 (ప్రజాదర్బార్) :**జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ వాతావరణంలో శుభాకాంక్షల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. నాయకులు మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాసేవలో మంత్రి మరింత ముందుకు వెళ్లాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పేట సుధాకర్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యువజన నాయకులు జాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### - ఇద్దరు మైనర్ బాలురు స్పాట్ లో మృతి






**రంగారెడ్డి జిల్లా బ్యూరో 6 జూన్ (ప్రజాదర్బార్):-** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ శివారులోని లింగారెడ్డిగూడ గ్రామం సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలయ్యారు. బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు బాలురు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, అత్యంత వేగంగా వెళ్తున్న బైక్ ముందుగా వెళ్లిన జేసీబీని ఢీకొని, అనంతరం ఎం.ఎస్.ఎన్ బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదం తీవ్రతకు బైక్ పూర్తిగా ధ్వంసమై, బాలురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల వయస్సు సుమారు 16 సంవత్సరాల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అయితే వారి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

### -ప్రత్యేక గ్రామసభల్లో ఎంపీడీవో గీతారెడ్డి పిలుపు



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ జూన్ 6:**గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో గీతారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన తాగునీటి సరఫరా,మొక్కల పెంపకం,పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు,రోడ్లు భవనాలు శాఖ ఏఈ అనంతరెడ్డి,ఏఈపిఆర్ చక్రధర్ ,ఇరిగేషన్ ఏఈ మనోహర్,హౌసింగ్ ఏఈ నరేష్ నాయక్,ఆర్ ఐ మల్లికార్జున్,సర్పంచులు మాలోతు మంగ్యా,గుండా సిద్దులు, వాంకుడోత్ సుధాకర్,కర్రె మాధవి,తునికి లక్ష్మీ,రావుల లక్ష్మి, దొనికేన రేణుక,పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు, ఏఎన్ఎం, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పురుషుల సహకారం అవసరం




**ఆత్మకూర్(ఎం),ప్రజాదర్బార్ జూన్ 6:** మహిళా సాధికారత సాధనలో పురుషుల భాగస్వామ్యం కీలకమని లీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండలం సర్వేపల్లి గ్రామంలో నీడ్స్ విద్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,బోస్కో సేవా కేంద్రం,విలీడ్ ప్రాజెక్టు సహకారంతో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్త్రీ,పురుషులు సమాజ అభివృద్ధికి సమాన భాగస్వాములని,మహిళలకు కుటుంబం,సమాజం నుంచి మద్దతు లభించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కే శిరీష,సర్పంచ్ ఉపేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ వెంకటేశ్,నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం లేకుండానే గ్రామసభ నిర్వహణ

**- సాదాసీదాక సాగిన గ్రామసభ..అధికారులను ప్రశ్నించిన గ్రామస్తులు.సభకు గైరహాజరైన సర్పంచ్**

**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;**ప్రజా పాలన ప్రగతి నివేదిక-99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ సాదాసీదాగా ముగిసింది. గ్రామసభ నిర్వహణపై గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం, సభకు అధ్యక్షత వహించాల్సిన సర్పంచ్ గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. గ్రామసభ నిర్వహణపై గ్రామస్తులకు ఎటువంటి సమాచారం అందించక పోవడంతో కొందరు గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకునేందుకు నిర్వహించే గ్రామసభ గురించి ముందస్తుగా తెలియజేయకుండా ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. మరోవైపు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు కూడా ఉదయం 9 గంటల సమయంలో మాత్రమే సమాచారం అందించినట్లు తెలిసింది. సభకు సర్పంచ్ హాజరు కాకపోవడంతో ఎంపీడీవో అనుమతితో ఉపసర్పంచ్ అధ్యక్షతన ఇన్‌చార్జి కార్యదర్శి మల్లారెడ్డి గ్రామసభను నిర్వహించారు. సభకు ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎలినినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించేందుకు నానో యూరియాను ఉపయోగించాలని కోరారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ప్రతి రైతు సహజ సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. భూమి సారాన్ని పెంపొందించి పంట దిగుబడులు పెంచేందుకు వ్యవసాయ శాఖ ద్వారా జీలుగు విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని సూచించారు. పంట అవశేషాల నిర్వహణ ద్వారా భూమి సారం పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఈ విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా లేదా విక్రయాలపై పోలీసు శాఖకు



సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో నాటుసారా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని, అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నాటుసారా విక్రేతలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడుస్తూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. అయితే గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై పెద్దగా చర్చ జరగకపోవడంతో గ్రామసభ అధికారుల సూచనలు, నివేదికలకే పరిమితమైందనే అభిప్రాయం వ్యక్తమైంది.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు




**ప్రజాదర్బార్,కరీంనగర్..** భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ లో శనివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 9 చదరంగం పోటీలలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలికల విభాగంలో ఎం .సాన్విత, జీ.తాన్వి, ఎన్ .సాన్విత, ఎల్ ,అద్వైత బాలుర విభాగంలో హీమాన్స్ రావు , కె. స్నితిక్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చరంగం పోటీల్లో ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు కంకటి సృజన కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, కోచ్ అభిరాం తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కై దశల వారి పోరాటాలకు సిద్ధం కండి

**- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి**

**- రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ సుధాకర్ కు పలు డిమాండ్లతో కూడిన టియుసిఐ వినతి**




**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొమ్మనబోయిన యాకయ్య జూన్ 06 (ప్రజాదర్బార్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్ లు అన్నారు. హైదరాబాదులోని మార్క్స్ భవన్ లో శనివారం జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో గ్రామపంచాయతీ కార్మికులను ఎందుకు చేర్చలేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 8 నుండి 22 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. జీతం పని బారెడు జీతం బెత్తెడు అన్న చందంగా గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు ఉన్నాయని అన్నారు. పంచాయతీ కార్మికుల శ్రమతో రాష్ట్రంలో ప్రభుత్వానికి అనేక అవార్డులు, రివార్డులు వస్తున్నాయని పేరు ప్రఖ్యాతులు పెరగటం కేవలం కార్మికుల శ్రమతోనే అనే విషయాన్ని విస్మరించరాదని అన్నారు. ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 6 ను మూడు విభాగాలలో గ్రామపంచాయతీ సిబ్బందిని ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకుఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యశీ మాట్లాడుతూ



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది సరికాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు ఇవ్వటం లేదని అన్నారు. ప్రభుత్వాల ఈ నిర్లక్ష్యాన్ని పంచాయతీ కార్మికులతో పాటు ఇతర రంగాల కార్మికులు కూడా ఐక్యంగా ఉ ద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఏదుట్ల కురుమయ్య, పాడిన బీకు గోవిందమ్మ, గట్టమ్మ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ సుధాకర్ కు ప్రతినిధి బృందంగా వినతి పత్రం అందజేశారు. వీలైనంత తొందరలో ఈ డిమాండ్లను పరిశీలించి పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కన్నెబోయిన లింగయ్య మృతి బాధాకరం. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;** మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన లింగయ్య మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి సంతాపం తెలిపి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీను, ఉద్యమకారుడు రఫీ , మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే జలీల్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, వల్లెపు శ్రీను, గుండు శ్రీను, ఉదయ భాస్కర్, మండవ అనిల్, ఎండి మౌలానా, తిరుమలి, కొత్తపల్లి అజయ్. బడుగుల వెంకటేష్, గుంజ పెద వెంకన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# వానాకాలం పంటల సాగుపై రైతులకు అవగాహన...

**- పంట అవశేషాలు కాల్చొద్దు.. భూసారం పెంచండి**

**- మండల వ్యవసాయ అధికారి వెల్పుల పూజ**

**హుస్నాబాద్ జూన్ 6 (ప్రజాదర్బార్):**హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్, జిల్లెల్లగడ్డ, పొట్లపల్లి, మాలపల్లి, బంజరుపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో రైతులకు వానాకాలం పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నేలలో తగిన తేమ శాతం ఉన్నప్పుడే రైతులు విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. వానాకాలానికి అనువైన విత్తనాల ఎంపిక, విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, ఆరుతడి పంటల సాగు విధానాలపై వివరించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న రకం వరి విత్తనాలను ఎంచుకోవాలని సూచించిన ఆమె, పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని హెచ్చరించారు. అవశేషాలను భూమిలోనే కలియదున్నడం వల్ల నేలలో కర్బన శాతం




పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం జనుము, జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రైతులకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు స్వామి, విజయ్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

# టిప్పర్ ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తూ ప్రమాదానికి కారణమైన వ్యక్తి అరెస్ట్.... ఎస్సై వీరేందర్

**ప్రజా దర్బార్ చింతకాని జూన్ 06....(ప్రతినిధి)** 05-06-2026 న తెల్లవారుజామున చింతకాని గ్రామానికి చెందిన మాతంగి నాగరాజు మరియు అతని స్నేహితుడు లింగాల మహేందర్ ఖమ్మంలోని ఆసుపత్రిలో ఉన్న తమ స్నేహితుడిని పరామర్శించి తిరిగి బైక్‌పై చింతకానికి వస్తుండగా, ఉదయం సుమారు 4:00 గంటల ప్రాంతంలో పందిళ్లపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో బోనకల్ నుండి ఖమ్మం వైపు వస్తున్న ఇసుక టిప్పర్‌ను డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న వారి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మాతంగి నాగరాజు తీవ్ర గాయాల కారణంగా సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, లింగాల మహేందర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రమాదం అనంతరం టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలివేసి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, టిప్పర్ డ్రైవర్ తోట వెంకటేశ్వర్లు,




తండ్రి మల్లయ్య, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి డ్రైవర్, నివాసం కంచికచర్ల, ఎన్టీఆర్ జిల్లా, పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాలి

**- ది నెస్ట్ స్కూల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, జూన్ 6 (ప్రజాదర్బార్) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని.. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "ది నెస్ట్ స్కూల్"ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్కూల్‌లోని సౌకర్యాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు ఉన్నత




లక్ష్యాలతో క్రమశిక్షణగా చదివి భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అమలా రెడ్డి, సీఈవో పెద్ది శశాంక్, చైర్మన్ సూర్య ప్రకాష్, ప్రిన్సిపల్ సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరో వార్డులో పేరుకుపోయిన పలు సమస్యలను పరిష్కరించాలి

**తొర్రూరు టౌన్ మహబూబాబాద్ జూన్ 06 (ప్రజాదర్బార్):** పురపాలక సంఘం తొర్రూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు యతిరాజరావు పార్కులో ఏర్పాటు చేసిన వార్డు సభ నిర్వహించారు. 6వ వార్డు అంబేద్కర్ నగర్ లో ఉన్న ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సరిపోను తరగతి గదులు లేనందున అదనపు తరగతి గదులు నిర్మించాలని, అంబేద్కర్ నగర్ లో పలు బజార్లలో ఉన్న విద్యుత్ స్తంభాలు, జజ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, నీటి సమస్యలు,మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సమస్యలు మరియు ఇతర మౌళిక వసతుల గురించి తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ తూనం శ్రవణ్, మున్సిపాలిటీ కమిషనర్ శ్యామ్ లకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి యాకయ్య, అంబేద్కర్ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు




రాయిశెట్టి యాకేందర్, మంగళపల్లి సుధాకర్, మాజీ అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు ఉన్నారు.

# మోటకొండూరులో ఘనంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

**మోటకొండూరు,ప్రజాదర్బార్ జూన్ 6:**ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు,ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బీర్ల ఐలయ్య ప్రజాసేవ, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నేతగా ఆయనను అభివర్ణించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని



వేడుకలను విజయవంతం చేశారు.

# మాన్‌సూన్ రెగట్టాలో తెలంగాణకు 15 పతకాలు

**హైదరాబాద్, జూన్ 06 (ప్రజా దర్బార్) :** హుస్సేన్‌సాగర్‌లో జరిగిన 17వ మాన్‌సూన్ రెగట్టా నేషనల్ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో ఆతిథ్య తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శనతో 4 స్వర్ణాలు సహా మొత్తం 15 పతకాలు సాధించింది. అండర్-16 గర్ల్స్ విభాగంలో రమీజా భాను స్వర్ణ పతకం గెలుచుకోగా, అండర్-16 బాయ్స్ విభాగంలో రవికుమార్ బెన్నెవోలు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రతిష్ఠాత్మక మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీ, ఎస్. హెచ్. బాబు మెమోరియల్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాడు. అండర్-18 ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ క్లాస్‌లో భద్రీనాథ్ నిరుడు-రిశ్విక జోడీ స్వర్ణం సాధించింది. సముద్ర తీరం లేని తెలంగాణ రాష్ట్రం సెయిలింగ్‌లో 15 పతకాలు సాధించడం విశేషమని యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ కోచ్



సుహైమ్ షేక్ పేర్కొన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

# చేవెళ్లలో గంజాయి సాగు బట్టబయలు

**- మూడు మొక్కల స్వాధీనం.. నలుగురు అదుపులో**



**చేవెళ్ల, జూన్ 06 (ప్రజాదర్బార్):** గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకు ంటునా ్నరని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉ ండాలని చేవెళ్ల ఫ్యూచర్ సిటీ సీఐ భూపాల్ శ్రీధర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కల సాగు వ్యవహారం శనివారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు చేవెళ్ల గ్రామంలోని చైత్ర రెస్టారెంట్ వెనుక ఉన్న ప్రీకాస్ట్ వాల్ తయారీ ప్రాంగణంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మూడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పంచులు, క్లూస్ టీం సమక్షంలో జరిగిన తనిఖీల్లో అక్కడ నివాసముంటున్న నలుగురు వ్యక్తుల గదులను పరిశీలించగా ఒక ఎండిపోయిన గంజాయి మొక్క, మరో సగం ఎండిన గంజాయి మొక్క లభించాయి. అనంతరం గదుల వెనుక భాగంలో పెంచుతున్న మరో పచ్చి గంజాయి మొక్కను గుర్తించారు. ఎంఆర్వో, ఎంపీఓ, పంచులు, క్లూస్ టీం సమక్షంలో స్వాధీనం చేసుకున్న మొక్కలను తూకం వేయగా ఎండిన, సగం ఎండిన రెండు మొక్కల బరువు కలిపి సుమారు 2.100 కిలోలు, పచ్చి మొక్క బరువు సుమారు 1.050 కిలోలు ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. అనంత రం వాటిని సీజ్ చేసి చట్టపరమైన విధానాల ప్రకారం సీల్ వేశారు. ఈ ఘటనకు సంబంధించి బీహార్ రాష్ట్రానికి చెంది న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారిపై



ఎన్‌డీపీఎస్ (చీఖూా) చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ, గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల సాగు, రవాణా, విక్రయం, వినియోగం సమాజానికి తీవ్ర హానికరమని అన్నారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉ ంటే వెంటనే డయల్-100 లేదా 112కు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మహమూద్



**మిర్యాలగూడ,జూన్ 6 ప్రజాదర్బార్:-** వక్ఫ్ బోర్డు రికార్డుల్లో ల్యాండ్ ను నమోదు చేసే విషయమై లంచం తీసుకుంటున్న నల్గొండ వక్ఫ్ బోర్డు ఇన్స్ స్పెక్టర్ షేక్ మహమూద్ ను శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ వక్ఫ్ బోర్డు పరిధిలో ఇన్స్ స్పెక్టర్ మహమూద్ పెద్దవూర మండల కేంద్రంలో గల జామె మసీద్ అబూబకర్ సిద్ధిఖ్ రెహమతుల్లా అలాయ్ ఆస్తిని వక్ఫ్ బోర్డు రికార్డుల్లో నమోదు చేయాలని ఓ వ్యక్తి గతేడాది ఫిబ్రవరి 25న వక్ఫ్ బోర్డు కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి నివేదికను హైదరాబాద్ వక్ఫ్ బోర్డు సీఈవోకు పంపించాల్సి ఉంటుంది. దీనికి గాను నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్ స్పెక్టర్ మహమూద్ రూ. 10వేల లంచాన్ని డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడతో ఏసీబీ



అధికారుల సూచనల మేరకు మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతని నుంచి రూ. 10వేల లంచం సొమ్మును స్వాదీనం చేసుకున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని మందుల వారి కాలనీలో వక్ఫ్ బోర్డు ఇన్స్ స్పెక్టర్ షేక్ మహమూద్ ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మహమూద్ ను అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని నల్లగొండ ఏసీబీ డీఎస్పీ జగదీష్ పేర్కొన్నారు.

# దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు...

**జహీరాబాద్ జూన్ 06(ప్రజాదర్బార్)** న్యాల్కల్ మండలం లోని హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు దొంగతనాల కేసులను పోలీసులు కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు జహీరాబాద్ డీఎస్పీ సైదా మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జూన్ 1వ తేదీన ముంగి మరియు బసంతపూర్ గ్రామాల్లో పొలం పనులు చేసు కుంటున్న ఇద్దరు మహిళల వద్ద నుంచి గుర్తుతెలియని వ్యక్తులు మొత్తం 2 తులాల బంగారాన్ని అపహరించి పారిపోయారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ కేసు నమోదు చేసి, తన బృందంతో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో నేడు గంగ్వార్ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడంతో, వారి వద్ద నుంచి



బంగారం, రూ. 15,000 నగదు, నేరానికి వాడిన పల్సర్ బైక్ మరియు రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన ఎస్సై దోమ సుజిత్, సిఐ జక్కుల హనుమంత్, క్రైమ్ సిబ్బంది ఆనంద్, ఓం దేవ్ మరియు పోలీస్ సిబ్బంది రవి, మహేష్‌లను డీఎస్పీ సైదా నాయక్ అభినందించారు.

# వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేసిన కలెక్టర్



**మిర్యాలగూడ, జూన్ 6 ప్రజా దర్బార్:-** వృద్ధాప్యములో ఉన్న తల్లి దండ్రులను నిరాధరించడంతో పాటు వారి ఇంటిని కబ్జా చేసిన కొడుకు నుంచి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ విముక్తి కల్పించారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఇంజం చంద్రకళ, రమణారెడ్డి (70) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సంతానం. ముగ్గురి విద్యాభ్యాసం పెళ్లిళ్ల బాధ్యతలను నిర్వర్తించినప్పటికి వృద్ధాప్యంలో ఆదరించడం లేదు. అంతే కాకుండా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో రమణారెడ్డి పేరు మీద ఇల్లు ఉంది. కాగా ఆ ఇంటిని ఒక కుమారుడు కబ్జా చేసి ఐదేళ్లుగా నివాసం ఉంటూ తల్లిదండ్రులను రానివ్వడం లేదు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధ దంపతులు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. వయోవృద్ధుల చట్టం 2007 ప్రకారం ఆ ఇంటిని తల్లి దండ్రులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ గత నెల



15న ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి అదే నేల 23న సంబంధిత విభాగాల ఉద్యోగులను ఆదేశించగా శనివారం మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, వన్ టౌన్ సీఐ నాగభూషణరావు, తహసిల్దార్ శ్రీనివాస్, శిశు సంక్షేమం, వయోవృద్ధుల శాఖ సంస్థల ఉద్యోగుల సమక్షంలో వృద్ధ దంపతులని హౌసింగ్ బోర్డు లో ఉన్న ఇంట్లో కి ప్రవేశం కల్పించారు. కొడుకు చర నుంచి ఇంటిని అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన వయో వృద్దులు జిల్లా కలెక్టర్ ఆర్డివో లకు కృతజ్ఞతలు తెలిపారు. వయో వృద్ధులని ఇబ్బంది పెడితే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైదులు, అనిల్ కుమార్, గోపమ్మ, సాజిద్, సాంబయ్య, రాములు, నాగిరెడ్డి నవీన్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి ఇంటి దొంగతనం కేసును ఛేదించిన అల్వాల్ పోలీసులు

**అల్వాల్, జూన్ 6 (ప్రజాదర్బార్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి తుర్కపల్లిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును అల్వాల్ పోలీసులు ఛేదించి శనివారం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. అల్వాల్ పోలీసుల వివరాల ప్రకారం వారి వద్ద నుంచి బంగారు, వెండి ఆభరణాలు, డెల్ ల్యాప్‌టాప్, ఆపిల్ వాచ్, 2.58 కిలోల గంజాయి, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నిందితులు మహమ్మద్ సలీం (19), భాను ప్రకాశ్ (19), మిడ్డెపాక భరత్ కుమార్ (19) లుగా పోలీసులు గుర్తించారు. వాహనాల తనిఖీల సమయంలో వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు వెల్లడైంది. వీరిలో ఇద్దరు జెప్టో డెలివరీ బాయ్స్ కాగా, మరొకరు బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.




# అయిజలో అద్భుతంగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న:

**-ఎమ్మెల్యే విజయుడు,**



**అయిజ జూన్ 6,(ప్రజా దర్బార్):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం 'నాట్యమయూరి దివ్య నృత్యాలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గత 30 రోజులుగా నిర్వహించిన సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ముగింపు సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు హాజరు కాగా, విశిష్ట అతిథిగా అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో కళల పాత్ర కీలకమని. చిన్నారులు ఇంత ప్రతిభను కనబరచడం అభినందనీయం అని ఆయన అన్నారు. చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, పట్టణంలో కళాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొని నృత్య ప్రదర్శనను తిలకించారు. చివరగా నృత్య గురువు దివ్యను అతిథులు ఘనంగా సత్కరించారు.



# పేదలకు సంక్షేమ పథకాలు చేరేలా గ్రామసభలు

**-అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి: ఎంపీడీఓ జలంధర్ రెడ్డి**

**వలిగొండ,ప్రజాదర్బార్ జూన్ 6:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా వలిగొండ, నాతాల్లగూడెం, ప్రొద్దటూరు,మాందాపుర ం,ఏదుల్లగూడెం ,దాసిరెడ్డిగూడెం,గొల్లెపెల్లి,కంచనపల్లి గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించ-ారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించారు .కార్యక్రమంలో తహశీల్దార్




దశరథ,ఎస్సై యుగంధర్,ఎంపీఓ ప్రేమలత,ఎంఈఓ భాస్కర్,ఏఈ నర్సింహ,ఏపిఓ పరుశురాం,ఏపిఎం అంజయ్య,ఏఈ సందీప్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు ,సర్పంచులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా ప్రమాణాల పాటింపుతోనే ప్రజారోగ్య పరిరక్షణ -- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి

**చేవెళ్ల,జూన్ 06(ప్రజాదర్బార్ ):** ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించాలంటే వీధి ఆహార విక్రేతలు పరిశుభ్రతతో పాటు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్లలోని అరుణ గార్డెన్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ దక్షిణ ప్రాంత కార్యాలయం (చెన్నై) ఆధ్వర్యంలో వీధి ఆహార వ్యాపారులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. శుభ్రమైన నీటి వినియోగం, నాణ్యమైన ముడి పదార్థాల ఎంపిక, సురక్షిత ఆహార నిల్వ విధానాలు, ఆహార భద్రతా చట్టాలు, నిబంధనల అమలుతో వినియోగదారుల విశ్వాసాన్ని పొందడంతో పాటు వ్యాపారాభివృద్ధి కూడా సాధ్యమవుతుందని



తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఆహార విక్రేతల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతినిధులు, కౌన్సిలర్లు, వీధి ఆహార వ్యాపారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అస్లాం

**మిర్యాలగూడ, జూన్ 6 ప్రజాదర్బార్:-** తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూ డబ్ల్యూజే-ఐజేయు) నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా అస్లాంను ఎంపిక చేసినట్లు టీయూ డబ్ల్యూజే-ఐజేయు నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రకటించారు. మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి ఫక్రుద్దీన్



(అస్లాం)ను టీయూ డబ్ల్యూజే-ఐజేయు అనుబంధ నల్గొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గానికి, వివిధ హోదాలలో ఉన్న యూనియన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అస్లాం ఎంపిక కావడం పట్ల నియోజకవర్గ పరిధిలోని పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహబూబాబాద్ ఆర్డిఓ గా ఎం రాజేశ్వరి

**మహబూబాబాద్ రూరల్ జూన్ 06 (ప్రజాదర్బార్):** మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారినిగా (ఆర్డీవో) ఏం.రాజేశ్వరి శనివారం విధులు స్వీకరించారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఖమ్మం నుండి బదిలీపై వచ్చారు, శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేశారు, అనంతరం విధులలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఎం రాజేశ్వరి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా నన్ను కలవవచ్చు అని ప్రజలకు సూచించారు.



# భీమలింగం అభివృద్ధికి భారీ ప్రణాళికలు

**-ఆలయ నిర్మాణం,వంతెనకు రూ.45 కోట్లు..**
**-ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం - ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ,ప్రజాదర్బార్ జూన్ 6:** వలిగొండ మండలం సంగెం గ్రామ సమీపంలోని భీమలింగాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఇప్పటికే రూ. 2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఆలయ నిర్మాణం,సమీపంలో వంతెన



నిర్మాణం సహా ప్రాంత అభివృద్ధికి రూ. 45 కోట్లతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళనతో పాటు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి,భీమలింగాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ,ఇరిగేషన్,రెవెన్యూ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

**వరంగల్ ప్రజాదర్బార్ జూన్6:**రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని




తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై జూన్ 21న సీకేఎం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకి 480 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని,ఏర్పాట్లను సంబంధిత శాఖ ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి,ఆర్డీవో వరంగల్ సుమ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూముల విలువ పెంచడం వలన రిజిస్ట్రేషన్ లపై భారం పడింది..!

## - తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు, అయిలేని మల్లికార్జున రెడ్డి



**హుస్నాబాద్, జూన్ 6 (ప్రజాదర్బార్)** :ప్రభుత్వం అధికంగా భూముల విలువలు పెంచడం వలన రిజిస్ట్రేషన్ లపై అధిక భారం పడింది అని రైతు రక్షణ సమితి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయిందని అనేక రియాల్టర్స్ అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో సతమత అయినారు ఆర్థిక అవసరాల కోసం భూములను అమ్ముకుందాం అంటే కొనుగోలు చేసే వారు కనుమరుగైనారు ప్రవేట్ అప్పులు తెచ్చుకొని అధిక వడ్డీలు కట్టలేక నానా థాంటల పడ్డారు మళ్ళీ ఇప్పుడు ప్రభుత్వం ఆదాయం కోసం భూముల విలువలు పెంచి భూములు కొనుగోలు చేసే వారిపై రిజిస్ట్రేషన్ చార్జీలు భారం అయినావి దాదాపు ఒక గజానికి నలుబై శాతం పైగా ఛార్జిలు పెరిగినవి దినితో అధిక చార్జీలు పెరుగడం వలన గత రెండు రోజుల నుశీడి రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో బాగా తగ్గిపోయినావి ప్రభుత్వం కనీసం ఇప్పటికైనా ఆలోచన చేసి భూముల విలువలు తగ్గించి రిజిస్ట్రేషన్ లపై అధిక భారం పడకుండా చూడాలని ప్రభుతాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# థియేటర్ యాజమాన్యంతో గొడవకు దిగిన సినీ ప్రేక్షకులు

## - దేవరకొండలో ఉన్న మైత్రి మేకర్స్ థియేటర్లో వసతులు నిల్ - ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన పెద్ది ప్రేక్షకులు - ప్రేక్షకుడు సహనం కోల్పోయి దాడులకు పాల్పడుతున్న వేళ - టికెట్ల పేరుతో,తినుబండారాల పేరుతో యాజమాన్యం దండిగా వసూల్.. - థియేటర్ యజమాన్యం అలసత్వంపై సంబంధిత అధికారులు స్పందించాలని కోరిన సినీ ప్రేక్షకుడు





**దేవరకొండ పట్టణం ప్రజా దర్బార్ ప్రతినిధి**దేవరకొండ పట్టణం పరిధిలో మైత్రి మూవీ మేకర్స్‌కు అనుబంధంగా ఉన్న దేవరకొండలోని వెంకటేశ్వర థియేటర్‌ను.గత రెండు రోజులుగా థియేటర్,యాజమాన్య సమస్యల విషయంలో అభిమానులు సినీ ప్రేక్షకుల నుండి తీవ్రమైన ఫిర్యాదులను ఎదుర్కొంటోంది,ముఖ్యంగా 'పెద్ది'సినిమా ప్రదర్శనల సమయంలో .హాలు లోపల గాలి సరిగ్గా ప్రసరించకపోవడం ("గాలి ఆడకపోవడం") వంటి ఫిర్యాదులతో సహా, ప్రేక్షకులలో అసంతృప్తి ఉన్నట్లు ప్రేక్షకులు వివరించారు.థియేటర్ లోపల ఊపిరాడక బిత్తరపోయిన ఫ్యాన్స్.'పెద్ది' షోలో ఏం జరిగిందంటే?ప్రముఖ నిర్మాణ సంస్థ 'మైత్రి'కి చెందిన వెంకటేశ్వర థియేటర్ యాజమాన్యంపై ప్రేక్షకులు,సినీ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన సరికొత్త చిత్రం 'పెద్ది' గురువారం విడుదలైన సందర్భంగా థియేటర్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.తమ అభిమాన హీరో సినిమాను ఎంతో ఇష్టంతో చూసేందుకు ప్రేక్షకులు,అభిమానులు పెద్ద ఎత్తున థియేటర్కు తరలివచ్చారు.సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకులకు థియేటర్ యాజమాన్యం తీవ్ర నిరాశను మిగిల్చింది.థియేటర్ లోపల కనీసం ఫ్యాన్లు,ఏసీలు కూడా సరిగ్గా పని చేయకపోవడంతో లోపల ఉన్న ప్రేక్షకులంతా తీవ్రమైన ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు.ఉక్కపోతను తట్టుకోలేక ఊపిరాడక బిత్తరపోవడం ప్రేక్షకుల వంతయింది.థియేటర్ నిర్వాహకుల నిర్లక్ష్య



వైఖరి పై ఇంటర్వెల్ సమయంలో ప్రేక్షకుల సహనం నశించింది. థియేటర్ లోపల కనీస వసతులు కల్పించకుండా ఏం చేస్తున్నారని యజమాన్యంపై తీవ్రంగా విమర్శిస్తూ.ప్రశ్నలతో నిలదీస్తూ తీవ్రమైన గొడవకు దారితీసింది అని చెప్పాలి.కూల్ డ్రింక్స్,పాప్ కార్న్ లతో పాటు బైక్,కార్ పార్కింగ్ పేరుతో విపరీతంగా పైసలు దోచుకుంటున్నారని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున యాజమాన్యంపైకి దూసుకెళ్లి గొడవకు దిగారు.ఈ క్రమంలో ఒకరిపై ఒకరు చేయి చేసుకునే పరిస్థితి రాగా,తోటి అభిమానులు జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగించారు.టికెట్ల పేరుతో,తినుబండారాల పేరుతో దండిగా వసూళ్లు చేస్తున్న యాజమాన్యం.ప్రేక్షకులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి,థియేటర్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రేక్షకులను ఇలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

# పరకాలలో బిఆర్ఎస్ పార్టీ కి గట్టి షాక్

## - మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో భారీగా బిజెపిలో చేరికలు



**పరకాల రూరల్ జూన్ 06 ప్రజాదర్బార్;?** శనివారం రోజున పరకాల నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బిఆర్ఎస్ పార్టీ ప్రజావ్యతిరేక వైఖరిని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ పరకాల రూరల్ మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన నాయకులకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. బిజెపిలోకి చేరిన వారిలో బిఆర్ఎస్ వార్డు మెంబర్ తాళ్ల మురళి, గ్రామ కార్యదర్శి తక్కలపల్లి కిరణ్, యూత్ అధ్యక్షుడు బండి శివ, ప్రధాన కార్యదర్శి మారబోయిన సదానందం, ముదిరాజ్ కుల పెద్దమనిషి ఐరాబోయిన స్వామితో పాటు బొజ్జం వంశీ, ఎండి అంజాద్, గుర్రం నాగరాజు, తక్కలపల్లి మొగిలి వంటి ముఖ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షుడు కాసాగాని రాజకుమార్, గీసుకొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్, సంగెం మండల అధ్యక్షుడు దామరుప్పుల చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ భారీ చేరికలతో పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా బలహీనపడ్డాయని, రాబోయే రోజుల్లో డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు నాయకత్వంలో పరకాల లో బిజెపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీగా చల్వాయి

## - జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మరో గుర్తింపు
## - అభినందించిన మంత్రి సీతక్క

**ములుగు,జూన్ 06(ప్రజాదర్బార్):**గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీలలో ఒకటిగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది .ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీల ఎంపికలో భాగంగా ములుగు జిల్లా గోవిందరావు పేట మండలంలోని చల్వాయి ఎంపికైంది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ, పంచాయతీ కార్యదర్శి బి. రాజశేఖర్లకు అవార్డును ప్రదానం చేశారు.శనివారం ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చల్వాయి గ్రామపంచాయతీ సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు చల్వాయి గ్రామపంచాయతీని




నామినేట్ చేసి విజయవంతంగా ఎంపిక చేయడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులను మంత్రి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ హుస్నాబాద్ నూతన పట్టణ కమిటీ ఎన్నిక..!

## - నగర కార్యదర్శిగా బత్తుల రాజు

**హుస్నాబాద్, జూన్ 6 (ప్రజాదర్బార్):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన నగర కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కన్వీనర్ సావుల ఆదిత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 77 సంవత్సరాలుగా ఏబీవీపీ జాతీయ పునర్నిర్మాణ లక్ష్యంతో విద్యార్థి, సమాజ సేవలో ముందంజలో నిలుస్తోందని పేర్కొన్నారు. జాతీయ భావాలతో దేశసేవ చేయడంతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హుస్నాబాద్ నూతన నగర కమిటీని ప్రకటించారు. నగర కార్యదర్శిగా బత్తుల రాజును నియమించగా, నగర ఉపాధ్యక్షులుగా బత్తుల సంతోష్, అంజి, సంయుక్త




కార్యదర్శులుగా అరుణ్, రంజిత్ ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్‌గా శిరీష, మహిళా కో-కన్వీనర్‌గా హాసిని, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా శశికుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా సందీప్, ఖేల్ కన్వీనర్‌గా పూర్ణచందర్, మిషన్ సాహసి కన్వీనర్‌గా అశ్విని, మిషన్ సాహసి కో-కన్వీనర్‌గా ప్రసన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా చరణ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, చరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోచంపల్లి చేనేతకు ప్రపంచ ఖ్యాతి

## -హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి' ప్రదర్శనను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ జూన్ 6:** పోచంపల్లి చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని భారీ నీటిపారుదల,పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 'థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శనను శనివారం ఆయన సందర్శించి స్టాళ్లను పరిశీలించారు.చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదే కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి ఉందని,చేనేత వస్త్రాలను ప్రోత్సహించి మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం,జిల్లా చేనేత అధికారి శ్రీనివాస్,సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూమ్

## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ







**వికారాబాద్ జిల్లాప్రతినిధి,జూన్ 6(ప్రజాదర్బార్)**డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో తాండూరు నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే. వెంకటాచారి, తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాథోడ్ దశరథ సింగ్, మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి ల సమక్షంలో రాండమైజేషన్ ద్వారా ఇండ్ల కేటాయింపు పై కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... తాండూర్ నియోజక వర్గంలో డబుల్ బెడ్ రూముల నిమిత్తం 8333 దరఖాస్తులు వచ్చాయని , 1001 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయన్నారు ప్రస్తుతం 581 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల కేటాయింపులు ఎలాంటి అవకతవకలు తావు ర్యాండమైజేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఉన్నట్లు అయితే మాత్రమే ఇండ్ల కేటాయింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హత లేకుండా ఇండ్ల కేటాయింపు జరిగిందని తెలిసిన పక్షంలో ఫిర్యాదులను స్వీకరించి మరో దఫా విచారణ చేపడతామని కలెక్టర్ తెలిపారు.

# మహిళల భద్రతే ఊపిరిగా రక్షకభట నిఘా

వరంగల్ నేర విభాగం(ప్రజాధర్బార్ ప్రతినిధి)జూన్ 6: మహిళల రక్షణే పరమావధిగా పోలీసు వ్యవస్థ నిరంతరం శ్రమిస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ.. సకల రంగాల్లోనూ సత్తా చాటుతున్న మహిళలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. వేధింపుల ఎదుట మౌనం వీడి, రక్షణ కోసం అందుబాటులో ఉన్న షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, వారి భవిష్యత్తు నిర్మాణంలో తల్లుల పాత్ర కీలకమన్నారు. ఇదే సమయంలో రహదారి భద్రతపై



అవగాహన పెంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనల పాటింపుతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు, స్థానిక సర్పంచ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పచ్చదనమే జీవకోటికి రక్ష: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి),జూన్ 5: కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉద్ఘాటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకుని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన పోలీస్ అధికారులతో కలిసి పండ్ల మొక్కలను నాటారు. అడవుల క్షీణత, వాహన, పారిశ్రామిక కాలుష్యం వల్ల వాతావరణ పరిస్థితులు తారుమారై, అకాల వర్షాలు, భానుడి భగభగలతో జనజీవనం అతలాకుతలమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే తరాలకు కాలుష్య రహిత, స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని



పిలుపునిచ్చారు. ఈ హరిత కార్యక్రమంలో డీసీపీలు అంకిత్ కుమార్, దారా కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నర్సింహారావు, నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ మెంబర్ ఆచారి జన్మదిన వేడుకలు...



మాడ్గుల జూన్ 6(ప్రజాదర్బార్): జాతీయ బిసి కమిషన్ మాజీ మెంబర్ తల్లోజు ఆచారి 60వ జన్మదిన వేడుకలను శనివారం మాడ్గుల మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో బిజెపి పార్టీకి చేసిన సేవలను హాలో నాయకులు కొనియాడారు, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన నిత్య కృషివలుడు ఆచారి అని ఆయన జీవితం యువ రాజకీయ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పల్లేటి జగన్, మండల బిజెపి అధ్యక్షులు పెద్దయ్య యాదవ్, నాయకులు సూదిని శివరాం రెడ్డి, తుమ్మేటి వెంకటరెడ్డి, దండు శ్రీనివాస్ గౌడ్, ఎరుకలి కాటం గౌడ్, ఈర్లపల్లి మధు సీనియర్ నాయకులు గజ్జ నిరంజన్ గౌడ్, చాట్ల శివ, ఆదిమళ్ళ గిరి, బెల్లంకొండ కృష్ణ ,మండల బూత్ అధ్యక్షులు ఎమ్మె శేఖర్ మహిళా, మోర్చా నాయకురాలు సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువత గంజాయి మత్తుకు దూరంగా ఉండాలి



## -మంచిర్యాల డిసిపి భాస్కర్

లక్సెట్టిపేట జూన్ 6( ప్రజాదర్బార్): యువత గంజాయి మత్తుకు బానిస కాకుండా , దానికి దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎల్కే గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత మీదనే ఆధారపడి ఉందని యువత సన్మార్గంలో ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో గంజాయి అమ్మినట్లు గాని, తాగినట్లు గానే అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి విక్రయించిన తాగిన నేరమని ఇప్పటికే పలువురు పై కేసులు నమోదు చేయడం జరిగింది అని అన్నారు. మహిళల భద్రత కోసం పోలీసులు షీ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలకు ఆకతాయిలతో ఎలాంటి ఇబ్బందులు కలిగిన 100 కు డయల్ చేయాలని ఫోన్ చేసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుంటారని అలాగే ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని , ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి నర్సయ్య, తాసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ఎస్సై గోపతి సురేష్, షీ టీమ్ ఎస్సై హైమ, తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో రైతులకు వ్యవసాయ అవగాహన కార్యక్రమం

సదాశివనగర్, జూన్ 6 (ప్రజాదర్బార్ ప్రతినిధి): మండలంలోని జనగామ గ్రామంలో శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి సులోచన మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ వినియోగం, పంటల నమోదు విధానం, అలాగే పంట అవశేషాల సరైన నిర్వహణపై విపులంగా వివరించారు. యూరియా యాప్‌లో మొబైల్ నంబర్ లింక్‌ను ముందుగానే తనిఖీ చేసుకోవాలని, యూరియా వచ్చిన రోజున ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద సమాచారం తెలుసుకోవాలని ఆమె సూచించారు. రెండు లేదా మూడు పంటలు సాగు చేస్తున్న రైతులు యాప్‌లో ఒకే పంటను మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న మరియు దొడ్డు వరి రకాలనే సాగు చేయాలని, వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చకుండా పొలంలోనే



కలిసిపోయేలా చూడాలని సూచనలు చేశారు. ఇంక రైతులు పార్మర్ రిజిష్టేషన్ చేసుకొని రైతులు వుంటే ఏవైనా సమస్యలు ఉన్నట్టుఐతే మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి ని సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుబాయి శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్యామ్ రావు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రణాళిక విజయవంతానికి గ్రామసభలు కీలకం

## - డీపీఓ డా. వెంకటేశ్వరరావు.

జన్నారం, జూన్ 06(ప్రజాదర్బార్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చింతగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) డా. వెంకటేశ్వరరావు హాజరై గ్రామసభ కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ సుతారి సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ ప్రజలు తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించిన డీపీఓ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, 99 రోజుల ప్రణాళిక ద్వారా



గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, పచ్చదనం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాసాని రాజన్న, ఉప సర్పంచ్ కావ్య, పంచాయతీ కార్యదర్శి రాజన్న, స్పెషల్ ఆఫీసర్ నందన్ వర్మ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు గీసుగొండ పోలీసుల హెచ్చరిక

## - నకిలీ విత్తనాలతో జాగ్రత్త!

వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి), జూన్ 5 : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలులో అత్యంత అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ పోలీసులు సూచించారు. నకిలీ ఉత్పత్తులు, లైసెన్స్ లేని విక్రేతల వల్ల అన్నదాతలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున, కేవలం గుర్తింపు పొందిన అధికారిక దుకాణాల నుంచే కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు. రైతులు కొనుగోలు చేసే ప్రతిసారీ ప్యాకెట్లపై ఉన్న తయారీ, గడువు తేదీలు, బ్యాచ్ నంబర్లను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు తప్పనిసరిగా పక్కా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తితే ఈ బిల్లులు, ఖాళీ ప్యాకింగ్ కవర్లే కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పద విక్రయాలు లేదా నకిలీల సరఫరా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు కానీ, సమీప పోలీస్ స్టేషన్‌కు కానీ సమాచారం అందించాలని సీఐ డి విశ్వేశ్వర్ కోరుతూ, రైతుల సంక్షేమం కోసం నకిలీ వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.



# చెరగని చరిత్ర ఎన్ టి రామారావు ది






నల్లగొండ జూన్ 06 (ప్రజాదర్బార్): నల్లగొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి కొంతమంది దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించడం జరిగింది. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి,ఎల్ వి.యాదవ్ ఎన్ టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలతో అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహానికి నిప్పంటించడం చాలా విచారకరమని,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి కోసం కృషి చేసిన దేవుడు లాంటి మనిషి,అవినీతి మచ్చ లేని నాయకుడు, భారతదేశం లోనే మొట్ట మొదటి సారి అనేక సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టినటువంటి నాయకుడి విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటన హేయమైన చర్య అని సంఘటనకు పాల్పడిన వారి పైన వెంటనే విచారణ చేపట్టి ఇలాంటి ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పక్షాన నల్గొండ ఎస్పీ కి మెమోరండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఎం.కె.ఐ సిద్ధిక్, కాంచనపల్లి క్రాంతికుమార్, వనమా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల శాంతియుత నిరసన

- చేనేత కార్మికుల పొట్ట కొట్టే ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా నిరసన
- కార్పెట్లు బెడ్ షీట్లు టెస్కో కంపెనీకి ఇవ్వనందుకు నిరసన గళం
- నల్ల రిబ్బన్లు ధరించి కొండ బాపూజీ జి విగ్రహం వద్ద శాంతియుతంగా పోరాటం
- నేతన్నల పోరాటానికి మద్దతు తెలిపిన టిఆర్ఎస్ బిజెపి



వరంగల్ ప్రజాదర్బార్ జూన్ 6: వరంగల్ జిల్లాలో చేనేత కార్మికులు శాంతియుత నిరసనకు పూనుకున్నారు. నేతన్నల పొట్టలు కొట్టే విధంగా టెండర్ విధానాన్ని తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వరాష్ట్రంలో నేత కార్మికుల జీవితాలను చిద్రం చేస్తోందని ఆరోపిస్తూ శనివారం వరంగల్ నగరంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు ధరించి శాంతియుతంగా నిరసనను తెలియజేశారు. ప్రభుత్వం దిగివచ్చి గతంలో లాగానే ప్రభుత్వ వసతి గురుకులాల్లో నేతన్నలు నేచిన కార్పెట్లు బెడ్ షీట్లు తీసుకునే



వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. నేత కార్మికుల శాంతియుత నిరసనకు బిజెపి బారాస మద్దతును తెలియజేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకట రమణ తమ సంఘీభావాన్ని తెలుపుతూ నేతన్నల పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే బారాస నాయకులు నన్నపనేని నరేందర్ నేతన్నల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నేత కార్మికులకు పని లేకుండా చేసే కుట్రలు పన్ను తుందని అన్నారు. సొంత రాష్ట్ర నేతన్నలకు పని కల్పించాల్సింది పోయి కమిషన్ల కోసం కార్పోరేట్ కంపెనీలకు హాస్టళ్లకు కార్పెట్లో బెడ్ షీట్లు సరఫరా చేసే విధంగా టెండర్ పిలవడం అన్యాయమని అన్నారు. నేత కార్మికులకు న్యాయం జరిగే వరకూ బారాస వెంట ఉంటుందని స్పష్టం చేశారు. ఈ శాంతియుతంగా నిరసన కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల నాయకులు అడిగొప్పుల సంపత్, యేలగం సాంబయ్య యేలుగం వెంకట రమణ, జాక్ కన్వీనర్ కటకం విజయకుమార్, పరికిపండ్ల రమేష్, దువ్వల రాజేందర్, వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్, మాజీ కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాటేటి రాములు, కూరపాటి సంపత్, ఓం ప్రకాష్, యేలుగం చిన్న భద్రయ్య, కోటూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


# నీట్--2026 పరీక్ష ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

## ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

కామారెడ్డి, జూన్ 6 (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి): రాష్ట్రంలో నీట్--2026 పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్--2026 పరీక్షకు 24 పట్టణాల్లో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షకు 72,956 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష నిర్వహణలో భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, రాష్ట్ర--జిల్లా స్థాయి సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రమే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణా, బయోమెట్రిక్ ధృవీకరణ, తనిఖీలు వంటి అన్ని అంశాలను




సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.

అదనంగా వరి ధాన్యం కొనుగోళ్లు, మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ, పాఠశాలల పునఃప్రారంభం వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని, మహిళా అభ్యర్థుల కోసం ప్రతి కేంద్రంలో మహిళా కానిస్టేబుళ్లు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దాలి

**– తెలంగాణ బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురి నరసింహ**

**– తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో గాని పట్టణ ప్రాంతాలలో గాని ప్రభుత్వ పాఠశాలలు దీనవ్యవస్థలోకి దిగజారుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.**

దేవరకొండ నియోజకవర్గం ప్రజా దర్బార్ జూన్ 06: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం ద్వారా పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పలు కీలక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూళ్ల స్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని. మౌలిక సదుపాయాల మెరుగుదల

ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆధునిక భవనాలు, విశాలమైన తరగతి గదులు, పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన తాగునీటి సౌకర్యం, బాలురు–బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు, ఆట స్థలాలు వంటి ప్రాథమిక వసతులు తప్పనిసరిగా కల్పించాలి. నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ బోధన ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు ఇంగ్లీషు మాధ్యమ విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్ల విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూనే ఇంగ్లీషు మాధ్యమ బోధనను సమర్థవంతంగా అమలు చేయాలి. ఇందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించాలి.

### డిజిటల్ విద్యా సౌకర్యాలు

స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ లెర్నింగ్ సాధనాలు అందుబాటులో ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలి. ఇది వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది.

### నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

పుస్తక జ్ఞానంతో పాటు జీవిత నైపుణ్యాలు కూడా విద్యార్థులకు అవసరం. క్రీడలు, వృత్తి విద్య కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులను భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయాలి. నాణ్యమైన విద్యకు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. వారికి నిరంతర శిక్షణ, ఆధునిక బోధనా పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా బోధన నాణ్యతను మెరుగుపరుస్తుంది. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక సంస్థల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. దీనివల్ల పాఠశాలల పట్ల బాధ్యతాభావం పెరుగుతుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, డిజిటల్ విద్య, నైపుణ్య శిక్షణ, సమర్థవంతమైన ఉపాధ్యాయ వ్యవస్థ వంటి అంశాలను బలోపేతం చేస్తే అవి ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా మారతాయి. తద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కూడా సమాన అవకాశాలతో కూడిన ఉత్తమ విద్య అందుబాటులోకి వస్తుంది.

– ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంలపై తల్లిదండ్రుల అభిప్రాయం

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ రంగుల్లో స్కూల్ యూనిఫాంలను అందిస్తున్నారు. అయితే, తరచూ యూనిఫాంల రూపకల్పన, రంగులు మారుతుండటంపై తల్లిదండ్రులు, ప్రజానీకం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



గతంలో అమలులో ఉన్న తెల్ల చొక్కా -- ఖాకీ నిక్కర్/ప్యాంట్ మరియు తెల్ల చొక్కా -- నీలం రంగు ప్యాంట్/స్కర్ట్ యూనిఫాంలు సరళంగా, ఆకర్షణీయంగా ఉండటంతో పాటు ఎప్పటికీ అనుకూలంగా ఉంటాయని తల్లిదండ్రులు భావిస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యార్థుల యూనిఫాంలలో మార్పులు చేయడం సరైన పద్ధతి కాదని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే కుట్టించిన డ్రెస్సులను అందించకుండా, క్లాత్ రూపంలో యూనిఫాం వస్త్రాలను అందిస్తే, విద్యార్థుల శరీరాకృతికి సరిపోయే విధంగా తల్లిదండ్రులు స్థానికంగా కుట్టించుకునే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. దీంతో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, డ్రెస్సుల వృథా కూడా తగ్గుతుందని చెబుతున్నారు.

అదేవిధంగా, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే బూట్లు, టై వంటి సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కల్పించాలని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా సమానమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరిగి, విద్యపై మరింత ఆసక్తి పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# కానిస్టేబుల్ సురేందర్‌కు సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందనలు



మందమర్రి, జూన్ 06 (ప్రజాదర్బార్): కోర్టు డ్యూటీ నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మందమర్రి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఈదునూరి సురేందర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సురేందర్ చూపిన నిబద్ధత, సమర్థతను ప్రశంసించిన సీపీ.. ఇదే ఉత్సాహం, స్ఫూర్తితో భవిష్యత్తులోనూ విధులు కొనసాగించాలని సూచించారు. పోలీస్ శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది ఇలాంటి ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు**

మంచిర్యాల ప్రతినిధి, జూన్6(ప్రజాదర్బార్): రాష్ట్రంలో నీట్–2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్–2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్–2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్షహూహూనిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్షహూహూనిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర




ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని,

ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 1 వేయి 204 మంది అభ్యర్థులు నీట్–2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ కేంద్రాల్లో పోస్టుల భర్తీ

**–మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్ జూన్ 6: జైనూర్ మండలంలోని గోండు గూడ గౌరీ, జంగం,వాడి గూడ, బూసి మెట్ట, రామ్ నాయక్ తండా ప్రాథమిక పాఠశాలల పరిధిలో నడుస్తున్న ప్రీ–ప్రైమరీ కేంద్రాల్లో ఇన్స్ ట్రక్టర్లు,ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జాదవ్ మధుకర్ తెలిపారు. ఇన్స్ ఇన్స్ ట్రక్టర్ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణత, ఆయా పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు తమ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ టిపిసిసి ఎస్సీ సెల్ కార్యదర్శిగా కొండ్రపల్లి రమేష్ నియామకం



డిండి మండలం ప్రజా దర్బార్ జూన్ 06:శుక్రవారం జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఎస్సీ సెల్ సంస్థాగత నిర్మాణం (రాష్ట్ర కార్యవర్గం) సమావేశంలో, డిండి మండలంలోని ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన కొండ్రపల్లి రమేష్ టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కొండ్రపల్లి రమేష్ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ్రపల్లి రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా అవకాశం కల్పించిన మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కొవ్వంపల్లి సత్యనారాయణకి, అలాగే దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ సెల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంనగర్ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్, ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 'బొగ్గు' సంక్షోభం?

**పదేళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠానికి నిల్వలు!**

**.. మెడికల్ బోర్డులో ఏసీబీ 'దెబ్బ'.. సింగరేణి యాజమాన్యం సంచలన వివరణ!**

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 6/ ప్రజా దర్బార్: దక్షిణాది రాష్ట్రాల వెలుగులకు ప్రధాన ఆధారమైన 'నల్లబంగారు' సామ్రాజ్యం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో బొగ్గు నిల్వలు భారీగా పడిపోయాయి. గత పదేళ్ల చరిత్రలోనే ఎన్నడూ లేనంత అత్యల్ప స్థాయికి బొగ్గు నిల్వలు పడిపోవడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. సాధారణంగా ఉండాల్సిన నిల్వల్లో సగం మాత్రమే అందుబాటులో ఉండటంతో.. రానున్న వర్షాకాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడుతుందా? అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బొగ్గు నిల్వల క్షీణత, కాంట్రాక్టుల్లో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' వివాదం, మెడికల్ బోర్డు అవినీతిపై ఏసీబీ విచారణ వంటి సంచలన అంశాలపై సింగరేణి యాజమాన్యం శనివారం అధికారిక పరిస్థితి?వివరణ ఇచ్చింది. 137 ఏళ్ల సుదీర్ఘ మైనింగ్ చరిత్ర గల సింగరేణిలో ప్రస్తుతం కేవలం లి26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలులి మాత్రమే ఉన్నట్లు యాజమాన్యం వెల్లడించింది. 2014 నుండి 2024 వరకు గనులు, సీహెచ్పీల వద్ద సగటున 50 లక్షల టన్నుల నిల్వలు ఉండేవి. 2015–16లో రికార్డు స్థాయిలో 70 లక్షల టన్నులు, 2016–17లో 74 లక్షల టన్నుల స్టాక్ ఉండేది. కానీ ఈ ఏడాది జూన్ 4 నాటికి నిల్వలు సగానికి పైగా పడిపోయి 26.51 లక్షల టన్నులకే పరిమితమవ్వడం గమనార్హం. ఉత్పత్తి అయిన బొగ్గును ఎప్పటికప్పుడు రైలు, రోడ్డు మార్గాల ద్వారా వినియోగదారులకు వేగంగా రవాణా చేయడం వల్లే నిల్వలు తగ్గాయని, ఇది బొగ్గు కంపెనీలలో సహజమైన రవాణా పరిణామమేనని యాజమాన్యం సర్దిచెప్పే ప్రయత్నం చేసింది.

ముఖ్యంగా వర్షాకాలంలో గనుల్లో ఉత్పత్తి తగ్గినప్పుడు, థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాల కోసం కనీసం 15 రోజులకు సరిపడేలా లి30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలనులి సిద్ధంగా ఉంచడం సింగరేణి ఆనవాయితీ. కానీ ప్రస్తుత నిల్వలు (26.51 లక్షల టన్నులు) ఆ కనీస అవసరం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. వర్షాకాలంలో విద్యుత్ కేంద్రాలకు నిరాటంకంగా సరఫరా చేయాలంటే ఈ నిల్వలు అత్యంత కీలకం కానున్నాయి. సింగరేణిలో ఓవర్ బర్డెన్ (పై మట్టి) తొలగింపు టెండర్లలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన పెట్టడం వెనుక ఉన్న అసలు కారణాలను యాజమాన్యం బయటపెట్టింది. స్థానిక భౌగోళిక, రాజకీయ, సామాజిక పరిస్థితులపై అవగాహన లేకుండా కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకుని.. ఆ తర్వాత పనులను మధ్యలోనే వదిలేస్తున్నారని తెలిపింది. ఉదాహరణకు:లిలి శ్రీరాంపూర్ ఓసీ–2 ప్రాజెక్టు, ఐకే ఓసీ లలో కాంట్రాక్టర్లు సైట్ పరిస్థితులను అంచనా వేయలేక పనులను మధ్యలోనే వదిలేశారు. దీనివల్ల సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతిన్నాయి. ఈ నష్ట నివారణ కోసమే మే 2025 నుండి 'సైట్ విజిట్' నిబంధన తెచ్చామని, ఇది పోటీని పరిమితం చేయడానికి కాదని స్పష్టం చేసింది. గుజరాత్ జి ఎం బి సి, ఎన్ఎండిసి వంటి జాతీయ సంస్థల్లో కూడా ఈ విధానం ఉందని, దీనివల్ల ప్రస్తుతం ఓబీ పనులు నిరాటంకంగా సాగుతున్నాయని వివరించింది.

**మెడికల్ బోర్డుపై ఏసీబీ పంజా.. ఇద్దరి అరెస్ట్!**

సింగరేణిలో కారుణ్య నియామకాలు, డిపెండెంట్ ఉద్యోగాల కోసం నిర్వహించే 'మెడికల్ బోర్డు'లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలు నిజమేనని తేలింది. దళారులు అమాయక కార్మికులను మోసం చేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై సింగరేణి యాజమాన్యమే స్వయంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసింది.

ఈ విచారణలో భాగంగా ఇప్పటికే ఇద్దరు సింగరేణి ఉద్యోగులను ఏసీబీ అరెస్ట్ చేసింది.లి వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకున్నారు. ప్రస్తుతం ఏసీబీ విచారణతో పాటు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను ముమ్మరం చేసింది. అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని యాజమాన్యం ఈ ప్రకటన ద్వారా గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు



ప్రజాదర్బార్,కరీంనగర్.. భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ లో శనివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 9 చదరంగం పోటీలలో జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు బాలికల విభాగంలో ఎం .సాన్విత, జీ.తాన్వి, ఎన్ .సాన్విత, ఎల్ ,అద్వైత బాలుర విభాగంలో హీమాన్స్ రావు , కె. స్నితిక్ రెడ్డి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 14 నుండి 16 వరకు హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి చరంగం పోటీల్లో ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు కంకటి సృజన కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, కోచ్ అభిరాం తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతే లక్ష్యం -- కామారెడ్డి షీ టీమ్ అవగాహన కార్యక్రమాలు

కామారెడ్డి, జూన్ 6 (ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు కామారెడ్డి కిసాన్ షాపింగ్ మాల్, ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట్ గ్రామం, బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించగా సుమారు 330 మంది ప్రజలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగ సమానత్వం, మహిళలపై వేధింపులు, సోషల్ మీడియా వేధింపులు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై దాడులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, సైబర్ బులీయింగ్ వంటి అంశాలపై షీ టీమ్ సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్ విధులు, మహిళలకు అందించే రక్షణ సేవలు, వేధింపులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 / 112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం సంబంధిత హెల్ప్‌లైన్లను సంప్రదించాలని సూచించారు. అలాగే కామారెడ్డి షీ టీమ్ నంబర్ 8712686094 ద్వారా కూడా సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా




నిర్భయంగా షీ టీమ్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి, 6 జూన్, ( ప్రజాదర్బార్ ప్రతినిధి ): ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలు గా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల పూడిక తొలగింపు, నీరు నిల్వ కాకుండా చర్యలు, పారిశు ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నామని ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేం దుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యా ధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. విద్యుత్‌ను పొదుపుగా , సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించా రు. జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మొరంగపల్లి గ్రామసభకు సర్పంచ్ గైర్హాజరు -- గ్రామంలో చర్చనీయాంశం.





మోమిన్‌పేట, జూన్ 6 ప్రజా దర్బార్: మోమిన్‌పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభకు గ్రామ సర్పంచ్ హాజరుకాకపోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ గైర్హాజరు కావడంపై పలువురు గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసభలో గ్రామ ప్రజల నుంచి పలు సమస్యలు, అభ్యర్థనలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు హామీ ఇచ్చారు. ఈ

కార్యక్రమానికి ఎస్సై భరత్ భూషణ్, ఏఈ ప్రణీత్, ఉపసర్పంచ్ పన్నాల బాల్రెడ్డి, కార్యదర్శి రాణి హాజరై గ్రామసభను నిర్వహించారు. గ్రామంలోని తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారుల మరమ్మతులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. అనంతరం ఎస్ఐ భరత్ భూషణ్ సురక్షమిత్ర రక్షణ నేత్ర గురించి గ్రామసభలో మాట్లాడారు మహిళలు విద్యార్థులు వృద్ధులు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో వెంటనే పోలీసులను సంప్రదించాలని, ప్రజల భద్రత పోలీస్ శాఖ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అయితే గ్రామానికి అత్యంత ముఖ్యమైన గ్రామసభకు సర్పంచ్ గైర్హాజరు కావడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రజాప్రతినిధి సమావేశానికి హాజరుకాకపోవడం సరైన విధానం కాదని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామసభలకు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఆరుగురు విద్యార్థుల ఎంపిక



షేక్ అభూదుల్లా



యం రేషిక్ రెడ్డి



మనోహార్

సదాశివనగర్, జూన్ 6: (ప్రజాదర్బర్ ప్రతినిధి): తెలంగాణ ఆదర్శ పాఠశాల, సదాశివనగర్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రాజారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 1,000 చొప్పున, సంవత్సరానికి రూ. 12,000 స్కాలర్‌షిప్ అందించనున్నారు. ఈ స్కాలర్‌షిప్ 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు కొనసాగనుంది. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు డి. మనోహర్, ఎం. రిషిక్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, జే. సంకీర్తన, డి. గీతిక, టి. రశ్విత. విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారి భవిష్యత్తు విద్యాభ్యాసంలో ఈ స్కాలర్‌షిప్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో ఉద్యోగావకాశాలు

**హైదరాబాద్లో శిక్షణ,ఉచిత వసతి,భోజనం: జిల్లా కలెక్టర్ కె. హరిత**



జైనూర్,ఆసిఫాబాద్, (ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 6, 2026: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రత్యేక ఉచిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె హరిత తెలిపారు. జీఎంఆర్ వర లక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో హైదరాబాద్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ,వసతి, భోజన సౌకర్యాలతో కూడిన శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా డ్రైవాల్ ఑ ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్, వెల్డింగ్ ఑ ఫ్యాబ్రికేషన్ టెక్నీషియన్,ఆటోమొబైల్, టూవీలర్ టెక్నీషియన్, రిఫ్రిజిరేషన్,ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఎక్స్కవేటర్ ఆపరేటర్,గెస్ట్ సర్వీస్ అసోసియేట్ (ఎఫ్ ఑ బీ),ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ (యువతులకు మాత్రమే) వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు మూడు ప్రతులు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల అభ్యర్థులకు జూన్ 9న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జైనూర్లోని కేఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో,కెరమెరి మండల అభ్యర్థులకు అదే రోజు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంపిడివో కార్యాలయంలో, తిర్యాణి మండల అభ్యర్థులకు జూన్ 10న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కార్యక్రమాన్ని రూపొందించినందున జిల్లాలోని నిరుద్యోగ యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు సన్మానం.



దండేపల్లి, జూన్ 6(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం గుడిరేవు పాఠశాల నుండి గురుకుల సీటు సాధించిన 4 విద్యార్థులకు మరియు క్రీడా పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థినికి సర్పంచ్ కళావతి,ఉప సర్పంచ్ అఖీల, వార్డు సభ్యులు శనివారంపాఠశాల అవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బండారి శ్రీనివాస్, శ్యామల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లోజు ఆచారి 60వ జన్మదినం వేడుకలు





కల్వకుర్తి(ప్రజాదర్బార్) జూన్ 6 జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి జన్మదినోత్సవ వేడుకలు కల్వకుర్తి పట్టణంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వేడుకగా జరిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ, ఆచారి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆచారి 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 60 మందితో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గాంధీనగర్ 13వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం ,కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, పండ్లు పంపిణీ చేశారు. జన్మదినోత్సవ వేడుకలలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం పదవిలో ఉన్నా లేకున్నా ఉద్యమాల ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించిన ఘనత తల్లోజు ఆచారికి దక్కిందన్నారు. తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం అనేకసార్లు పదవులకు అవకాశం వచ్చిన పార్టీ మారకుండా ఒకే పార్టీని నమ్మి భారతీయ జనతా పార్టీనీ గ్రామ గ్రామాన విస్తరించడం జరిగిందని నాయకులు తెలిపారు. ఉద్యమాలతోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా ఆచారి తనదైనశైలిలో ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. జన్మ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, శ్రీరాములు, బిజెపి నాయకులు దన్నోజు నరేష్ చారి,నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సూర్య కృష్ణ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పాలకుర్ల రవిగౌడ్,బాబీ దేవ్,గంగాధర్, పర్వతాలు, కుడుముల రాంరెడ్డి, శివ, తోడేటి అరవింద్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ను విమర్శించే హక్కు ఎవరికీ లేదు

**- మంథని సంపత్**




నస్పూర్, జూన్ 06 (ప్రజాదర్బార్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు లేదని ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మంథని సంపత్ స్పష్టం చేశారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జనసేనకు అనుమతి నిరాకరించడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమన్నారు. పవన్ కళ్యాణ్‌ను అడ్డుకోవాలని చూడటమే జనసేన సాధించిన తొలి విజయమని, భారత పౌరుడిగా ఆయనకు దేశంలో ఎక్కడైనా రాజకీయం చేసే హక్కు ఉందని పేర్కొన్నారు.

ఎన్నికల ముందు యువతకు 30 వేల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గెలిచాక ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని, బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా ఉండి కూడా కేటీఆర్ యువతకు చేసిందేమీ లేదని ఈ సందర్భంగా జనసేన ప్రతినిధులు మండిపడ్డారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి సొంత నిధులు విరాళంగా ఇచ్చిన గొప్ప వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్‌దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సైదుల శ్రీను, మాయ రమేష్, ఆవుల సాగర్, విష్ణు, సంధ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత -- సమాజ ప్రగతికి బలమైన పునాది



కామారెడ్డి, 6 జూన్ ( ప్రజాదర్బార్ ప్రతినిధి ) : ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 99 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ) బృందం నేడు కామారెడ్డి పట్టణంలోని లేబర్ అడ్డాలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది కార్మికులు పాల్గొని మహిళల భద్రత, బాలల సంక్షేమం మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీ యూ అధికారులు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల దుష్పరిణామా లు, బాలల భద్రత, లింగ వివక్ష, లింగ పక్షపాతం, మహిళలపై హింస, సైబర్ నేరాలు, సైబర్ వేధింపులు, షీ టీమ్స్ సేవలు మరియు రోడ్డు భద్రత అంశాలపై సమగ్రంగా వివరించారు. సమాజంలో ఎక్కడైనా మహిళలు, బాలలు లేదా సాధారణ ప్రజలకు సంబంధించిన సమస్యలు, వేధింపులు లేదా నేరాలు గుర్తించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలలు మరియు బలహీన వర్గాల భద్రత కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకా రంతో నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవు తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏహెచ్‌టీయూ సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించా రు. అలాగే లేబర్ అడ్డా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, డైలీ లేబర్ కార్మికులు మరియు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి


**-ప్రకృతి మిత్ర వ్యవస్థాపకుడు గుండేటి యోగేశ్వర్ రావు**




నస్పూర్, జూన్ 06 (ప్రజాదర్బార్): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ప్రకృతి మిత్ర వ్యవస్థాపకుడు గుండేటి యోగేశ్వర్ రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను వివరించారు. ప్రత్యామ్నాయంగా మట్టి, వెదురు, జూట్, కాటన్‌తో తయారుచేసిన పర్యావరణహిత వస్తువులు, మట్టి వినాయక విగ్రహాలు, వెదురు బుట్టలు, ప్లేట్లు, స్పూన్లు, జూట్ బ్యాగులు, బట్ట సంచులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. స్టాల్స్‌ను జీఎం మునిగంటి శ్రీనివాస్ పరిశీలించి జూట్ బ్యాగులు, బట్ట సంచులను ఆవిష్కరించి పంపిణీ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో మొక్క నాటారు. కార్యక్రమంలో ఎన్. సత్యనారాయణ, వీరేశం, మల్లయ్య, సురేష్, బస్సర్ల రాజేశం, హనుమాన్ గౌడ్, పర్యావరణ ప్రేమికులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జైనూర్ విద్యుత్ శాఖకు నూతన ఏఈ లచ్చన్న

**–నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి**



జైనూర్,(ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 6: జైనూర్ మండల విద్యుత్ శాఖ నూతన అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా ఎం. లచ్చన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. జన్నారం మండలంలో విధులు నిర్వహించిన ఆయన బదిలీ పై జైనూర్‌కు వచ్చారు.ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ మండల ప్రజలకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సేవలు అందించడవే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.విద్యుత్ అంతరాయాలు,సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే శాఖ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. మండలంలో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. గతంలో ఇన్‌చార్జ్ ఏఈగా కృష్ణసాయి విధులు నిర్వహించగా, ప్రస్తుతం రెగ్యులర్ ఏఈగా లచ్చన్న బాధ్యతలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. స్థానిక ప్రజలు, శాఖ సిబ్బంది నూతన ఏఈకి శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డి జిల్లాలో జర్నలిస్టులకు రెయిన్‌కోట్లు

## పంపిణీ చేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి, 6 జూన్, ( ప్రజాదర్బార్ ): ప్రతికూల వాతావరణంలోనూ మీడియా సేవలు కీలకమన్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా స్థానిక రిపోర్టర్లు గమనికలు అందించే సేవలకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్థానిక జర్నలిస్టులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. వర్షా కాలంలోనూ, ప్రతికూల వాతావరణంలోనూ మీడియా సేవలు కీలకమని కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ అన్నారు. జర్నలిస్టులు వర్షంలో సమర్థవంతం గా పనిచేయాలని కోరారు.జిల్లాలో వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని కలెక్టర్ ఇటీవల ఆదేశించారు. టోల్‌ఫ్రీ నంబర్ 08468--220069 అందుబాటులో ఉందన్నారు. 2026 నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధి కోసం అధికారులను అంకితభావంతో పనిచేయా లని సూచించారు. సమిష్టి కృషితో జిల్లాను అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కొత్త సంవత్సరంలో జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పీ సీఈ ఓ చందర్, సిపిఓ రఘు నందన్, జిల్లా పౌర సంబంధాల అధికారిని తిరుమ ల, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, హార్టి కల్చర్ జ్యోతి, డి వై ఎస్ ఓ వెంకటేశ్వర గౌడ్, పిడి మెప్మ శశీధరెడ్డి, డి ఈ ఓ , ఎస్సీ కార్పొరేషన్ వెంకటేశ్వర్లు, భూగర్భ జల శాఖ సతీష్, పిడి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, ఇండస్ట్రియల్ లాలూ, బిసి కార్పొరేషన్ జయరాజ్, ఆడిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రావులపల్లి గ్రామసభ నిర్వహణ





**– ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

**– ఎంపీడీవో సృజన సాహిత్య.**

మోమిన్ పేట జూన్ 6 ప్రజా దర్బార్.: మోమిన్‌పేట మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో శనివారం గ్రామసభను సర్పంచ్ పోలీస్ శశికళ యాదవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో సృజన సాహిత్య, ఎస్సై భరత్ భూషణ్ గ్రామహో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామసభలు కీలకమని, ప్రజలు తమ సమస్యలను గ్రామసభ వేదికగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ భాగస్వాములై కావాలని తెలిపారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు అందజేయాలన్నారు. గ్రామాల్లో భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోహో ఉప సర్పంచ్ అపర్ణ ,వాడు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రతాపరెడ్డి, మల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దండేపల్లి,జూన్ 6(ప్రజా దర్బార్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని వెల్గనూర్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి రాజన్న అన్నారు.దండేపల్లి మండలం నంబాల గ్రామంలో శనివారం వెల్గనూర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకొని బడి వయసు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ఈ ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బృందం గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ సర్వే నిర్వహించారు. బడి బయట ఉన్న పిల్లలను, ఐదేళ్లు నిండిన బాలబాలికలను గుర్తించి, వారిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా అందుతున్న వసతులను తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా

- అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన.
- ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పంపిణీ,
- డిజిటల్ తరగతుల ద్వారా సులభతరమైన బోధన.



- రుచికరమైన, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన వసతి ఉంటుందన్నారు.
- తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళి వేల రూపాయలు ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ఈ సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వెల్గనూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, సతీష్, ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్

మంచిర్యాల ప్రతినిధి, జూన్6(ప్రజాదర్బార్): క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చందనగిరి శ్రీనివాస్‌ను టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీనివాస్‌కు సంబంధించిన నియామక పత్రాన్ని చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అందజేశారు. రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎస్సీ వర్గాల అభ్యున్నతి, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానం, మంత్రి వివేక్ వెంకటస్వామి, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎజెన్సీని కబలిస్తున్న బెల్ట్ షాపులు

**–అధికారుల నిర్లక్ష్యం పై గ్రామీణ పేదల సంఘం ఆగ్రహం**



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, జూన్ 6:జైనూర్, సిర్పూర్(యు) ఎజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కూటికల శంకర్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు గిరిజన కుటుంబాల ఆర్థిక,సామాజిక పరిస్థితులను దెబ్బ తీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జైనూర్ మండలంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు సిడం ధర్ముతో కలిసి మాట్లాడిన కూటికల శంకర్, గ్రామసభల్లో ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మహిళలు, యువత మద్యానికి బానిసలవుతు కుటుంబాలు సంక్షోభం లోకి నెట్టబడుతున్నాయని పేర్కొన్నారు.ఎజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని,బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారితో పాటు వారికి సహకరిస్తున్న వైన్స్ యజమానులపై కఠిన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యను నిర్లక్ష్యం చేస్తే జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ అధికారి, ఎక్సైజ్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయడం తో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇటీవల రౌటసంకెపల్లి దత్తత గ్రామ పర్యటనకు వచ్చిన గవర్నర్‌కు కూడా ఎజెన్సీ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల నియంత్రణపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎజెన్సీ ప్రజల సమస్యలను అధికారులు చిన్నచూపు చూడవద్దని గ్రామీణ పేదల సంఘం నాయకులు, మహిళలు స్పష్టం చేశారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

## Mcpiu డిమాండ్.





**– ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్**

కామారెడ్డి, 6జూన్, ( ప్రజాదర్బార్ ): కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని తడిసిన ధాన్యాన్ని కామారెడ్డి ఎం సిపిఐయు పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడు తూ, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం జాప్యం చేస్తుందని వర్షాకాలం సమీపిస్తున్న ఇంకా 30% దాన్యం కళ్ళల్లోనే మగ్గుతుందని ఇప్పటికే వర్షానికి దాన్యం మొలికెత్తిందని మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే భేష్కర్తగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అలాగే దాన్యంలో తరుగు పేరుతో ఒకటి పాయింట్ ఐదు శాతం ఉండగా దాన్ని మూడు నుంచి ఐదు కిలో లకు తూకం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మిల్లర్లు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మామూలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెల్డింగ్ కేంద్రాల వద్ద తనిఖీలు చేపట్టకపోవడం మూలంగా లక్షలాది రూపాయలు విలువైన ధాన్యా న్ని రైతులు కోల్పోతున్నారని అన్నారు ఎప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మెల్లలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు మిల్లర్ల అరాచ కాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు కోత పెట్టిన ధాన్యాన్ని తీసుకు రైతులకు చెల్లించాలని డిమాం డ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రఘుపతి రాజు శ్రీనివాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం.. ప్రగతికి మూలధనం

దేవరకొండ నియోజకవర్గం ప్రజా దర్బార్ జూన్ 06: నేడు భూగోళం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పులు. ఎండలు మండిపోతున్నాయి, కాలం కాని కాలంలో వర్షాలు కురుస్తున్నాయి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. వీటన్నింటికీ మూలకారణం మనిషి తన స్వార్థం కోసం ప్రకృతిని విధ్వంసం చేయడమే. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – – 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా దేవరకొండ సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా మిగిలిపోకుండా, సమాజానికి ఒక దిక్సూచిగా నిలిచింది.

### న్యాయస్థానం వేదికగా.. సామాజిక బాధ్యత

సాధారణంగా కోర్టులు అంటే చట్టాలు, తీర్పులు, న్యాయ విచారణలు గుర్తొస్తాయి. కానీ, దేవరకొండ సివిల్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, మున్సిపల్ అధికారులు, న్యాయవాదులు కలిసి మొక్కలు నాటడం ద్వారా సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఇచ్చారు. న్యాయాన్ని రక్షించడమే కాదు, సమాజ మనుగడకు ఆధారమైన పర్యావరణాన్ని రక్షించడం కూడా తమ బాధ్యతేనని వారు నిరూపించారు. గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత అన్నట్లు, "పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత." చట్టాలు కేవలం శిక్షించగలవు, కానీ పర్యావరణ స్పృహ అనేది మన అంతరాత్మ నుండి రావాలి. ప్రతి ఒక్కరూ తమ జీవితంలోని ప్రత్యేక రోజులను మొక్కలు నాటడం ద్వారా పండుగలా జరుపుకోవాలన్న ఆమె పిలుపు అచరణీయమైనది.



మొక్కే కదా అని నిర్లక్ష్యం వద్దు.. అది భావితరాల శ్వాస అభివృద్ధి పేరుతో మనం కాంక్రీట్ అడవులను సృష్టిస్తున్నాం కానీ, కన్నతల్లి లాంటి ప్రకృతిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మరుస్తున్నాం. మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ దుర్గా రెడ్డి పేర్కొన్నట్లు, చెట్లు కేవలం పచ్చదనాన్ని ఇచ్చేవి కావు; అవి మనకు ప్రాణవాయువును అందించే ఫ్యాక్టరీలు. వాయు కాలుష్య నియంత్రణ, భూగర్భ జలాల సంరక్షణ, వాతావరణ సమతుల్యత మరియు జీవ వైవిధ్య పరిరక్షణలో చెట్ల పాత్ర అనన్య సామాన్యం. నేడు మనం నాటే ప్రతి మొక్క, రేపటి తరం శ్వాసించే స్వచ్ఛమైన గాలికి గ్యారెంటీ.

### ముగింపు:

నాటడం ఒక ఎత్తయితే, దానిని మహావృక్షంగా పెంచడం మరొక ఎత్తు. దేవరకొండలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను అక్కడి సిబ్బంది, అధికారులు నిరంతరం కొనసాగించాలి. ఈ వనమహోత్సవ స్ఫూర్తి కేవలం కోర్టు ఆవరణలకో, ప్రభుత్వ కార్యాలయాలకో పరిమితం కాకూడదు. ప్రతి ఇల్లూ ఒక నందనవనం కావాలి, ప్రతి హృదయం పర్యావరణ ప్రేమికుడిగా మారాలి. అప్పుడే మన భూగోళం సురక్షితంగా ఉంటుంది, భావితరాలు సుఖంగా జీవిస్తాయి. పచ్చని చెట్లే ప్రగతికి అసలైన బాటలు.

# పలు వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**– మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి**

రామకృష్ణాపూర్, జూన్6(ప్రజాదర్బార్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శనివారం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 11, 13, 22 వార్డులలో నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత శ్రీనివాసు ఈ కార్యక్రమంలో పాల్గొని వార్డులలో నెలకొన్న పలు సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సకాలంలో అందేలా చూడాలని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పెండింగ్ పనుల పూర్తి విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వినతిని పరిశీలించి అందరికీ సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొమ్మ భూమాగౌడ్, జక్కనబోయిన మంజుల కుమార్, సాంబయ్య, ఆర్నె సంధ్య సతీష్, రంగ లక్ష్మీ రాజు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, రెవెన్యూ అధికారి సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, బిఆర్ఎస్, సిపిఐ పార్టీల నాయకులు, పట్టణ ఎస్సై జాడి శ్రీధర్, ఎఎస్ఐ సత్తయ్య, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com